




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY









సంపుటి 10 | సంచిక 154 | కర్నూలు | మంగళవారం జూలై 01 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## క్వాంటమ్ కంప్యూటింగ్‌ను మనం అందిపుచ్చుకోవాలి: సీఎం చంద్రబాబు



అమరావతి: క్వాంటమ్ కంప్యూటింగ్‌ను మనం అందిపుచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. 1990లలో ఇంటర్నెట్ వల్ల ప్రపంచం ఓ గ్లోబల్ విలేజ్‌గా మారిందని ఉద్ఘాటించారు. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలని చెప్పుకొచ్చారు. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారిందని వెల్లడించారు. క్వాంటమ్ వ్యాలీపై విజయవాడలోని నోవాటెల్‌లో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. 1995 టెక్నాలజీ రివెల్యూషన్‌ను ఇండియా పొందిందని, దానిలో తన పాత్రా ఉందని గుర్తుచేసుకున్నారు సీఎం చంద్రబాబు.ఏపీకి ఎన్నో అడ్వాంటేజీలు ఉన్నాయని.. శ్రీహరికోట రాకెట్ లాంచింగ్ ఇక్కడే ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏరోస్పేస్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అన్నారు. ఏపీ గ్రీన్ ఎనర్జీలో చాలా బలంగా ఉందని తెలిపారు. 1989లో కుప్పం నుంచి పోటీచేస్తూ ఒక పబ్లిక్ మీటింగ్‌లో తాను ఎలక్ట్రానిక్ ఎక్స్ఛేంజ్ తెస్తానని చెప్పానని.. అయితే ఆ విషయంతో తన ప్రత్యర్థులు తప్పుపట్టారని గుర్తుచేశారు.

## తెలంగాణలో ప్రమాదంపై ప్రధాని మోదీ సహా ప్రముఖుల విచారం



అమరావతి, జూన్ 30: తెలంగాణ రాష్ట్రంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో పలువురు కార్మికులు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. రసాయనిక పరిశ్రమలో రియాక్టర్ పేలి కార్మికులు మృతిచెందడంగ్ర్భ్రాంతికి గురి చేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే పీఎంఆర్ఎఫ్ ఫండ్ నుంచి మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రధాని మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డిలో ఒక కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మృతుల బంధువులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50,000 ఎక్స్ గ్రేషియా అందిస్తాము' అని ప్రధాని మోదీ ప్రకటించారు.

**ప్రమాదంపై పవన్ ఆవేదన :** తెలంగాణ రాష్ట్రంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో చోటు చేసుకున్న ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు దుర్మరణం పాలయ్యారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడం మూలంగా చోటు చేసుకున్న ఈ పరిశ్రమలో గాయపడ్డవారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వారికీ, ఇతర క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను' అంటూ డిప్యూటీ సీఎం పవన్ ట్వీట్ చేశారు.

**దిగ్ర్భ్రాంతికి గురిచేసింది: మంత్రి లోకేష్** తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచి రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలిన ఘటనలో 8 మంది మృతి చెందిన విషయంగ్ర్భ్రాంతి కలిగించింది. ఈ ఘటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు తీవ్రంగా గాయపడిన వార్త ఆందోళనకు గురిచేసింది. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.








హైదరాబాద్,జూన్ 30: తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న వేళ ఆ పార్టీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికిసోమవారం హైదరాబాద్‌లో అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వద్ద విలేకర్లతో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వెళ్లితే.. తనను అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాజా సింగ్ వివరించారు.కిషన్ రెడ్డికి లిఖిత పూర్వకంగానే లేఖ రాసినట్లు తెలిపారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కిషన్ రెడ్డికి చెప్పి.. లేఖ రాశానన్నారు. ఎమ్మెల్యేగా డిస్ క్వాలీఫై చేసేలా అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ పంపమని ఆయనతో పేర్కొన్నట్లు చెప్పారు. 2014 నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానన్నారు. తాను టెర్రరిస్టుల హిట్ లిస్ట్‌లో ఉన్నానని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకూడదని పార్టీలోని కొందరు పెద్ద నాయకులు కోరుకుంటున్నారని వివరించారు.ఇక తాను బీజేపీలో కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. తనకు మద్దతు ఇస్తే.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటూ తన అనుచరులను కొందరు బెదిరించారని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తాను ముహూర్తం సైతం చూసుకున్నానని తెలిపారు. మీకో దండం.. మీ పార్టీకో దండమని బీజేపీ అగ్రనాయకత్వాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు.మరో వైపు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. ఇప్పటికే ఆయన నామినేషన్ దాఖలు చేశారు. రామచందర్ రావు పేరును మంగళవారం ప్రకటించే అవకాశముంది. అదీకాక కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం తెలంగాణలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును ఎంపిక చేసినట్లు రాష్ట్ర నేతలకు ఈ సందర్భంగా అమిత్ షా సూచించినట్లు తెలుస్తోంది. ఆయన పేరును అధికారికంగా పార్టీ ఎన్నికల కమిటీ మంగళవారం ప్రకటించనుంది. ఇక మరో నామినేషన్ దాఖలైతే ఎన్నికలుఅనివార్యమయ్యేపరిస్థితి ఏర్పడేది. కానీ నామినేషన్ దాఖలు చేసేందుకుతనఅనుచరగణంలో పార్టీ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను లోపలికి అనుమతి ఇవ్వలేదు. దీంతో బీజేపీకి రాజాసింగ్ గుడ్ బై చెప్పారు.

## లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ



న్యూఢిల్లీ: ఐపీఎల్ వ్యవస్థాపకుడు, మాజీ చైర్మన్ లలిత్ మోదీకి సుప్రీంకోర్టులోఎదురుదెబ్బ తగిలింది.విదేశీ మారకద్రవ్య నిర్వహణచట్టం నిబంధనల ఉల్లంఘన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టోరేట్ తనకు రూ. 10.65 కోట్ల జరిమానా విధించడాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాలు చేశారు. ఈ మొత్తాన్ని బీసీసీఐ చెల్లించేలా ఆదేశించాలని కోరుతూ ఆయన న్యాయస్థానం సోమవారంనాడు తోసిపుచ్చింది. అయితే చట్టం ప్రకారం తనను తాను రక్షించుకునే హక్కు లలిత్ మోదీకి ఉందని న్యాయమూర్తులు పీఎస్ నరసింహ, ఆర్.మహదేవన్‌తో కూడిన సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది.ఈ కేసులో లలిత్ మోదీ 2023 డిసెంబర్ 19న ముంబై హైకోర్టును ఆశ్రయించారు. తనను బీసీసీఐ ఉపాధ్యక్షుడుగా నియమించారని, ఆ సమయంలో తాను ఐపీఎల్ చైర్మన్‌గా కూడా ఉన్నానని తన పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు. అయితే ఆయన వేసిన పిటిషన్‌లో అర్థం లేదని, ఫెమా కింద వ్యక్తిగతంగా ఆయనకు ఫెనాల్టీ వేసినందున, ఆ మొత్తం బీసీసీఐ చెల్లించాల్సిన పని లేదని హైకోర్టు పేర్కొంటూ ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. రూ.లక్ష రూపాయలు జరిమానా కూడా కోర్టు విధించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.బోర్డు బైలాస్ ప్రకారం బీసీసీఐ అధికారిక విధుల్లో ఉన్నప్పుడు ఆ సంస్థే వారికి నష్టపరిహారం చెల్లించాలని లలిత్ మోదీ వాదనను హైకోర్టు తోసిపుచ్చడాన్ని సుప్రీంకోర్టు సైతం సమర్థించింది. లలిత్ మోదీ పిటిషన్‌ను కొట్టివేసింది. ఐపీఎల్‌లో ఉండగా లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న లలిత్ మోదీ 2010లో లండన్‌కు పారిపోయారు.




విజయవాడ, జూన్ 30: ఏపీ బీజేపీ కొత్త అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్ పేరు ఖరారైనట్లు తెలుస్తోంది. అందరి అభిప్రాయాల మేరకు మాధవ్ పేరు ఖరారు చేసినట్లు సమాచారం. అయితే అధికారికంగా వెల్లడించే వరకు పేరు చెప్పవద్దని కమలం పార్టీ నాయకులకు అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. ఏపీ బీజేపీ చీఫ్ ఎంపిక నేపథ్యంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ కొత్త బాస్‌పై మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నేడు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయ్యిందన్నారు.రాష్ట్ర రాజకీయ పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. అధ్యక్ష పదవికి పేరు నిర్ణయం జరిగిపోయిందని చెప్పారు. కార్యకర్తలు, నాయకుల అభీష్టం మేరకు పేరు ఖరారైందన్నారు. అధికారికంగా అధ్యక్షుడి పేరు ప్రకటించడమే మిగిలి ఉందని ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు.

## ఏపీ లిక్కర్ కేసులో కీలక మలుపు

అమరావతి, జూన్ 30: ఏపీ మద్యం కుంభకోణం కేసు కీలక మలుపు తిరిగింది. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పీఏలు బాలాజీ, నవీన్‌ను సిట్ బృందం అదుపులోకి తీసుకుంది. ఎన్నికల సమయంలో తెలంగాణ నుంచి ఏపీ సరిహద్దుల్లోకి 8 కోట్ల 20 లక్షల రూపాయిలు సొమ్మును బాలాజీ తీసుకొచ్చినట్లు అభియోగాలు ఉన్నాయి. అప్పట్లోనే ఈ సొమ్మును ఎన్నికల సంఘం స్వాధీనం చేసుకుంది. మరోవైపు సిట్ బృందం వెంటాడుతుందనే భయంతో వీరిద్దరూ ఇండోర్ పారిపోయారు. అయితే ఇండోర్ నుంచి ఏపీలో వైసీపీ నేతలకు ఫోన్ చేస్తుండడంతో లోకేషన్ ఆధారంగా ఇండోర్‌కు వెళ్లాయి సిట్ బృందాలు.సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా ఇద్దరిని సిట్ బృందం ఇండోర్‌లో అదుపులోకి తీసుకుంది. గతంలో బాలాజీని పోలీసులు అరెస్టు చేశారని కోర్టులో వైసీపీ నేతలు హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. తమ అదుపులో లేరని అప్పట్లోనే సిట్ బృందం కోర్టుకు తెలిపింది. ఇక అప్పటి నుంచి బాలాజీ, నవీన్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసిన సిట్ ఎట్టకేలకు ఇండోర్‌లో అదుపులోకి తీసుకున్నారు.



## కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తాం..

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించామని, కార్యాచరణపై ప్రతి జిల్లాల్లో సమావేశం ఏర్పాటు చేశామని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సూచనలు తీసుకున్నామని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 26 జిల్లాలకు సంబంధించి అందరితో మాట్లాడి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నామని, 2500 కిలోమీటర్లు ఈ జూన్ నెలలోనే తాను పర్యటించానని అన్నారు.

**విభజన హామీలు అమలు కాలేదు..** ఏపీసీసీ అధ్యక్షురాలిగా అందరితో స్వయంగా మాట్లాడానని, కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేలా అడుగులు వేస్తామని షర్మిల అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని, బీజేపీ సర్కార్, ప్రధాని మోదీ రాష్ట్ర విభజన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జగన్మోహన్ రెడ్డిలు బీజేపీని ప్రశ్నించే పరిస్థితిలో లేరని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అక్రమ పొత్తు పెట్టుకుంటే... చంద్రబాబు కూటమిలో పొత్తు పెట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ మాత్రమే రాష్ట్రం కోసం మోదీని నిలదీస్తోందని అన్నారు. కేంద్రంలో మోదీ అధికారంలో ఉన్నారంటే అందుకు చంద్రబాబే కారణమని, అయినా రాష్ట్రం కోసం చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి తేవడం లేదని విమర్శించారు.

**మోదీ ముందు మెడను వంచిన జగన్..** పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించినా ఒక్కరూ కూడా మాట్లాడటం లేదని, 41 మీటర్లకు నీటి నిల్వ చేస్తూ బీజేపీ నిర్ణయం తీసుకున్నా.. ఏపీ నుంచి ఒక్క ఎంపీ కూడా ప్రశ్నించడంలేదని షర్మిల మండిపడ్డారు. . విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపుతామన్న దానిపై ఇంత వరకు స్పష్టత లేదన్నారు. విభజన హామీ ఒక్కటి కూడా అమలు కాకపోయినా .. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మోదీకి మద్దతు ఇస్తున్నారని, బీజేపీని వైయస్సార్ మొదటి నుంచీ వ్యతిరేకించారని ఆమె అన్నారు.

# సంపాదకీయం

## తమిళనాట కమలం ప్లాన్ పనిచేసేనా

తమిళనాడు రాజకీయ రంగస్థలం నటులతో కిటకిటలాడుతున్నది. తెలుగు రాజకీయాల మీద సినీ నటుల ప్రభావమూ, పెత్తనమూ మొదలయింది 1982లో మహానటుడు ఎన్టి రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టాకనే అయినా తమిళనాడులో మాత్రం రాజకీయాలను సినిమావాళ్ళు శాసించడం నేడు కొత్తగా జరుగుతున్నదేమీ కాదు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రానికి అయిదవ ముఖ్యమంత్రిగా, తమిళనాడు తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన తమిళుల ఆరాధ్య నాయకుడు అన్నాదురై మొదలుకొని నేడు ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న డిఎంకె ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి వరకూ అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్న సినిమావాళ్ళు ఎందరో. ఉదయనిధి స్టాలిన్ ఇప్పటివరకు అనేక సినిమాల్లో నటించి, నిర్మించారు. తమిళనాడు వెలుపల చాలామందికి తెలియకపోయినా, ఆయన తండ్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కూడా యువకుడుగా ఉన్నప్పుడు కొన్ని సినిమాల్లో నటించారు. భారత సినీ పరిశ్రమలో అత్యుత్తమ నటుల్లో ఒకరిగా పేరుపొందిన కమల్ హాసన్ నటుడిగా కొనసాగుతూనే ఎం.ఎన్.ఎమ్ (మక్కల్ నీది మయ్యమ్) పేరిట పార్టీ పెట్టి, రాజకీయాల్లో తన ఉనికిని కొనసాగిస్తున్నారు. ఆయన ఇటీవల రాజ్యసభకు నామినేట్ కూడా అయ్యారు. ప్రస్తుత తరం మాస్ హీరోల్లో ఒకరైన నటుడు విజయ్ జోసఫ్, ఇండస్ట్రీలో తనకు ముందున్నవారిని అనుసరిస్తూ తన రాజకీయ పార్టీ టివికె (తమిళగ వెట్రి కజగం)ని స్థాపించారు. వీరంతా వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ప్రారంభంలోనే చెప్పుకున్నట్టు తమిళ సినిమా, రాజకీయాలు విడదీయలేనివి. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి తమిళనాడు ముఖ్యమంత్రుల్లో ఎక్కువమంది రాజకీయ నేపథ్యం కంటే సినిమారంగం నుండి వచ్చినవారే ఎక్కువ. ఇప్పుడు, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఒక ప్రముఖ నటుడు ఈ జాబితాలో చేరారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ తమిళనాడు ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, బిజెపి, దాని మిత్రపక్షాల తరపున ప్రచారం నిర్వహించనున్నారు. సరదాగా చెప్పాలంటే, బిజెపికి ఇప్పుడు ఇతర పార్టీలలోని స్టార్‌లను ఎదుర్కొనే 'స్టార్' క్యాంపెయినర్ దొరికాడు. గత కొన్ని సంవత్సరాలుగా పవన్ కళ్యాణ్ హిందూత్వ భావజాలానికి ప్రతినిధిగా మారిపోయారు. ఆలయాల పరిపాలన, ధర్మాదాయ శాఖల విధానాల్లో మార్పుల కోసం కృషి చేస్తూ, హిందూ మతానికి సంబంధించిన అంశాలపై బలంగా అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ఇటీవలికాలంలో ఆంధ్రప్రదేశ్‌లో కంటే తమిళనాడులోనే ఎక్కువ రాజకీయాలు చేస్తున్నట్టున్నారు. తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రంలో ఆయన ఎప్పుడైనా మాట్లాడాల్సివస్తే మరో 20 సంవత్సరాలపాటు కూటమి అధికారంలో ఉంటుందని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉంటారని, అందుకు ఆయనే సమర్థుడని ప్రకటిస్తుంటారు. తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడంకోసం ఆయన పడుతున్న తపన అందరూ చూస్తున్నారు 'మురుగ భక్తర్గళ్ మానాడు' అనే ఒక ఆధ్యాత్మిక సమ్మేళనానికి అతిథిగా హాజరయ్యారు. సభకు హిందూ ధార్మిక గురువులు, భారతీయ జనతా పార్టీ నాయకులతోపాటు జనం కూడా పెద్ద సంఖ్యలోనే హాజరయ్యారు. భగత్ సింగ్ భక్తుడిగా, చేగువేరా శిష్యుడిగా మొదలయిన పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం ఎన్నికల్లో కమ్యూనిస్టులతో చెట్టపట్టాలు వేసుకొని తిరిగిన తరువాత హఠాత్తుగా సనాతన హిందూమార్గం పట్టింది. భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్‌కు అనుబంధంగా పనిచేసే ఒక మత సంస్థ ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనంలో పవన్ కళ్యాణ్ ప్రసంగం అంతా ఒక నికార్సైన సనాతన హిందూవాదిగానే సాగింది. తమిళనాడులో 2026 ఏప్రిల్ లో శాసనసభ ఎన్నికలు జరగాల్సి ఉన్నది. ఇప్పటివరకు అక్కడ అధికారంలోకి వచ్చినవి ప్రధానపక్షాలైన డిఎంకె లేదా ఎఐఎడిఎంకె మాత్రమే. అయితే ఒక విశేషం ఏమిటంటే ఈ రెండు పార్టీలుప్రతిసారి అక్కడ అధికారంలోకి వచ్చింది ఇతర పార్టీలతో కలిసి కూటమిగానే. ఒంటరిగా ఎప్పుడూ పోటీ చేసి గెలిచింది లేదు. ఎఐఎడిఎంకె మాత్రం ఒక్కసారి ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వచ్చినట్టుంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్ లేదా భారతీయ జనతా పార్టీ.. ఈ రెండు ప్రధాన ద్రవిడ పార్టీలు ఏదో ఒక పార్టీతో కలిసి కూటమిలో కొనసాగుతూ ఉంటాయి.. భారతీయ జనతా పార్టీ దక్షిణాదిలో కర్ణాటక తప్ప ఇటీవలి దాకా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో గానీ ఎప్పుడూ అధికారంలోకి వచ్చింది లేదు. తమిళనాడులోని ఇతర రాష్ట్రాల స్టార్ క్యాంపెయినర్‌లతో పోల్చితే, పవన్ కళ్యాణ్‌కు తమిళ భాషతో పరిచయం ఉండటం అదనంగా కలిసొచ్చే అంశం. ఇటీవల పవన్ కళ్యాణ్ మధురైలో హాజరయిన మురుగ భక్తుల మహాసభ.. ఆయన తమిళనాడు పర్యటనలలో మొదటిదేమీ కాదు. తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తూ చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా పవన్ కళ్యాణ్ తిరుపతిలో సభ పెట్టి తీవ్రమైన విమర్శలు చేశారు. ఉదయనిధి పేరు ప్రత్యక్షంగా ప్రస్తావించకపోయినా సనాతన ధర్మాన్ని ఎవరూ నిర్మూలించలేరు అని కౌంటర్ ఇచ్చారు. ఈ సంవత్సరం మొదట్లో పవన్ కళ్యాణ్ తమిళనాడు, కేరళలలో పలు ఆలయాలను సందర్శిస్తూ 'సనాతన ధర్మాన్ని రక్షించేందుకు ప్రత్యేకబోర్డు కావాలి' అంటూ ప్రచారం చేశారు. ఈ పర్యటనకు 'సనాతన ధర్మ యాత్ర' అని పేరు కూడా పెట్టారు. ఆయన్ని కాషాయ వస్త్రధారణలో జనం ఈ రెండు రాష్ట్రాల్లో ప్రతి చోటా చూశారు. బిజెపి ప్రభావం తక్కువగా ఉన్న ఈ రాష్ట్రాల్లో అడుగు పెట్టేందుకు ఇది ఆయన చేసిన ప్రయత్నంగా భావించాలి . ప్రముఖ విశ్లేషకుడు, 'తుగ్లక్' తమిళ పత్రిక సంపాదకుడు ఎస్. గురుమూర్తి ఒక టివి ఇంటర్వ్యూలో చెప్పినట్టు పవన్ తమిళనాడులో అత్యధికంగా ఉన్న తెలుగు జనాభాను బిజెపి వైపు ఆకర్షించడానికి తన సందేశాన్ని బలంగా వినిపించగలడేమో చూడాలి.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి మాట్లాడుతున్న కోట డిప్యూటీ తాహసిల్దార్ మల్లికార్జున్ రావు




కోట జూన్ 30 (శ్రీ చక్ర): చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని కోట డిప్యూటీ తాహసిల్దార్ మల్లికార్జున్ రావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని గూలి పంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూల్ వద్ద పౌరుహక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల్లాగా కలిసి ఉండాలన్నారు. అదేవిధంగా పౌరులకు ఉన్న హక్కులు, చట్టాల గురించి ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని అన్నారు. చట్టాలు అందరికీ సమానమని సమస్యల్లో ఉన్నవారికి న్యాయం చేసేందుకు చట్టాలు ప్రతి ఒక్కరికి దోహదపడతాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహాసిల్దార్ మల్లికార్జునరావు, వ్యవసాయ అధికారి సుచేంద్రప్రసాద్, కోట ఎస్సీ గర్ల్స్ హాస్టల్ హెచ్ డబ్ల్యు ఓ టి. ఉషారాణి, అంగన్వాడి సూపర్వైజర్ కవిత, తదితర స్థానికులు పాల్గొన్నారు.

# భారీ అగ్ని ప్రమాదం

## భారీ పేలుడు.. పలువురు మృతి

సంగారెడ్డి జిల్లా: పఠాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి కెమికల్స్ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో 12 మంది మృతిచెందగా.. మరో 15 మందికిపైగా తీవ్రగాయాలు అయ్యాయి. బాధితులను వెంటనే పలు ఆస్పత్రులకి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు పరిశ్రమలో మంటలు ఎగసిపడుతున్నాయి. పేలుడు ధాటికి కార్మికులు ఎగిరిపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు చెబుతున్నారు. పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకున్నారు. మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. రియాక్టర్ పేలడంతోనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సిగాచి కెమికల్స్ ఫ్యాక్టరీ పరిసరాల్లో దట్టమైన పొగ అలుముకుంది. ఘాటైన వాసనతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దీంతోచుట్టుపక్కల వారిని అధికారులు ఖాళీ చేయించారు. ఘటనాస్థలికిఎవరూ రావొద్దనిఅధికారులు సూచించారు. పేలుడు ధాటికి పరిశ్రమ భవనం కుప్పకూలాగా, మరో భవనానికి బీటలు పడ్డాయి. ఫ్యాక్టరీలో ఒడిశా, ఇతర రాష్ట్రాల కార్మికులు పనిచేస్తున్నారు. వారినీ అక్కడి నుంచి దూరంగా పంపించి వేస్తున్నారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, హైడ్రా, రెవెన్యూ అధికారులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సహాయ చర్యలను ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. సంఘటన స్థలానికి మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### పాశమైలారం భారీ అగ్నిప్రమాదం.. సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు వెంటనే తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

### క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: హరీష్‌రావు

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమా దం జరిగి కార్మికులు అందులో చిక్కుకోవడం అత్యంత విషాదకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. కార్మికు లు, సిబ్బందిని కాపాడేందుకు అవసరమైన అన్నిచర్యలు వెంటనే చేపట్టాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు కోరారు. పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో పేలుడు సంభవించిందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. భూమి కంపించేంత శబ్దం వచ్చిందని చెప్పుకొచ్చారు. 149మంది వరకు ఈ పరిశ్రమలో ఉదయం పని చేశారని వెల్లడించారు. ఈ ప్రమాదంలో నాలుగు అంతస్థుల భవనం కుప్పకూలిందని.. 8మంది చనిపోయారని అన్నారు. మృతుల హరీష్‌రావు అన్నారు. ఉదయం తొమ్మిది గంటలకు ఈ ప్రమాదం జరిగితే సహాయక చర్యల్లో నిర్లక్ష్యం వహించారని మాజీ మంత్రి హరీష్‌రావు మండిపడ్డారు.

## విద్యార్థులకు చిన్నతనం నుండే పార్లమెంటు లాంటి అత్యున్నత చట్టసభలపై అవగాహన కల్పించడం అభినందనీయం మాజీ ఎంపీ టీజీ వెంకటేష్






కర్నూలు, జూన్ 30 (శ్రీచక్ర): దేశంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో నగర శివారులోని డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి ఫార్మసీ కళాశాలలో ఏర్పాటుచేసిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా నాయకురాలు గీతామాధురి, నిర్మల కిషోర్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు రామస్వామి, డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత డాక్టర్ కె.వి. సుబ్బారెడ్డి, కార్పొరేటర్ శ్రీమతి పద్మలత రెడ్డి తో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ స్పీకర్ గా వ్యవహరించారు. కార్యక్రమం అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే పార్లమెంటు లాంటి అత్యున్నత చట్టసభలపై అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు .దేశంలో రాజ్యాంగాన్ని పార్లమెంటు నడుపుతుందని ఆయన వివరించారు. పార్లమెంటులో దేశానికి అవసరమైన కీలకమైన బిల్లులు ఆమోదించడంతోపాటు దేశ భవిష్యత్తు ఉద్దేశించి అంశాలను చర్చిస్తుందని, ఎక్కడైనా పొరపాట్లు జరిగితే దానిని ఎదిరించేందుకు అవసరమయ్యే నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. ఈ విషయాన్ని భావిభారత పౌరులు అయిన విద్యార్థులు చిన్నతనం నుంచే తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు.. పార్లమెంటులో అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకుల మధ్య జరిగే ఆవేశపూరిత చర్చలపై ప్రజల్లో అపోహలు ఉన్నాయని, వాటిని తొలగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష, అధికార పార్టీల మధ్య కేవలం విషయం పరంగా వాదనలు ఉంటాయని, పార్లమెంటు వాయిదా పడిన వెంటనే అందరూ స్నేహితులుగా కలిసిమెలిసి వెలుగుతారని ఆయన వివరించారు. పార్లమెంటులో అధికార పార్టీ నాయకులు ఆవేశంగా మాట్లాడితే వారికి సంబంధించిన కార్యకర్తలు ,ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆవేశంగా మాట్లాడితే వారికి సంబంధించిన కార్యకర్తలు ఆవేశానికి లోనవుతుంటారని, అలాంటి అపోహలకు గురి కావద్దని వివరించారు. పార్లమెంటులో ప్రవేశపెట్టి ప్రతి బిల్లుపై కూలంకషంగా చర్చ జరుగుతుందని చెప్పారు. పార్లమెంటులో ప్రతి శాఖకు సంబంధించి స్టాండింగ్ కమిటీ ఉంటుందని, తాను కూడా ఆరు శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా వ్యవహరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆయా శాఖలకు సంబంధించి పార్లమెంటు స్టాండింగ్ కమిటీలు పూర్తిస్థాయి నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తాయని తెలిపారు. మొక్కై వంగనిదే.. మానై వంగదు అనే సామెతను గుర్తు చేస్తూ విద్యార్థి దశలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇక విద్యార్థులను ఉద్దేశించి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా విషయంపై కమిట్మెంట్ తీసుకుంటే అది చేయగలమా లేదా అన్నది ఆలోచించిన తర్వాతే తీసుకోవాలని సూచించారు. లేదంటే ఎదుటివారిలో తప్పుడు అభిప్రాయం కలుగుతుందని తెలియజేశారు. జీవితంలో ఎవరూ కూడా ఆశించి పని చేయరాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో నిజమే మాట్లాడాలని, న్యాయంగా బతకాలని ఆయన సూచించారు. ఎవరైనా తప్పు చేస్తే ఆ విషయాన్ని ఇతరులతో చర్చించకుండా నేరుగా ఆ వ్యక్తితోనే పొరపాటు సరిదిద్దుకోమని సూచించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు చెప్పిన వారికి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.

## హత్య కేసులో ముద్దాయి అరెస్టు

మంత్రాలయం , జూన్ 30,(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త ను అరెస్టు చేసినట్లు మంత్రాలయం సిఐ రామానుజులు తెలిపారు. సోమవారం స్థానిక పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భార్య లక్ష్మీదేవి పై అనుమానం తో నిత్యం వేదిస్తుండేవాడని , శారీరకంగా , మానసికంగా చిత్రహింసలు పెట్టేవాడని ఈ నెల 27 తేదిన భార్య లక్ష్మీదేవి ని తెల్లవారుజామున వ్యవసాయ పనిముట్లు ( మేడితోక ) తో భర్త బోయ హనుమంతు భార్యను దారుణంగా కొట్టి హత్య చేయడం జరిగిందన్నారు. మృతురాలి బంధువులు ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుడు బోయ హనుమంతు ను సూగూరు క్రాస్ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించడం తో అరెస్టు చేసి కోర్టు లో హాజరు పరిచి రిమాండుకు తరలించినట్లు సిఐ తెలిపారు. ఎవరే గాని ఇలాంటి క్షణకావేశంతో జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ రామాంజులు సూచించారు. ఈ సమావేశంలో మంత్రాలయం ఎస్ఐ శివాంజుల్ , కానిస్టేబుల్ ఉన్నారు.




## తుడా చైర్మన్ దివాకర్ ను కలిసిన కోనేటి సుమన్ కుమార్




సత్యవేడు,జూన్30(శ్రీచక్ర):తుడా చైర్మన్ దివాకర్ ను నారాయణవనం జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తిరుపతి లోని తుడా కార్యాలయా నికి మధ్యాహ్నం సుమన్ కుమార్ చేరుకొని తుడా చైర్మన్ దివాకర్ ను కలిసి శాలువా కప్పి,పుష్ప గుచ్చం అందించి ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గంలో తుడా నిధుల తోజరుగుతున్న అభివృద్ధి పనులను గురించి సుమన్ తుడా చైర్మన్ దివాకర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుదేశం పార్టీ నాయకులు మాణిక్య రెడ్డి,ప్రసన్న కుమార్, నాదముని పాల్గొన్నారు.

## గణేష్ మణిరత్నం కు అభినందనలు తెలిపిన కలెక్టర్.



తిరుపతి,జూన్ 30(శ్రీచక్ర):ఈ నెల జూన్ 15 నుండి 20 వరకు సింగపూర్ లో జరిగిన ఆసియా కప్ స్టేజి -2 ఆర్చరీలో పాల్గొని టీమ్ సిల్వర్ మెడల్ సాధించిన నాయుడుపేట తిరుపతి జిల్లా వాస్తవ్యుడు అయిన తిరుమూరు గణేష్ మణిరత్నంను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్,జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పుష్ప గుచ్చం అందజేసి శాలువ కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఇంకా మరిన్ని విజయాలు తెచ్చి మన జిల్లాకు,రాష్ట్రానికి,దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

## రాఘవేంద్ర రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు




మంత్రాలయం, జూన్ 30(శ్రీచక్ర) : మాధవరం తెదేపా కార్యాలయం నందు మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డిని వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. నాలుగు మండలాల నుండి సహకార బ్యాంకు ఛైర్మన్లు, మెంబర్లు అందరూ కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. మాకు అవకాశం కల్పించినందుకు కూటమి పార్టీ అధిష్టాన నాయకత్వానికి ధన్యవాదాలు తెల్పుకుంటూ,మాకు అవకాశం కల్పించడానికి ముఖ్య పాత్ర పోషించిన ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి,ఉలిగయ్య,రఘునాథ్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి లకు వెంకటపతిరాజు,అయ్యన్న, మారెప్ప, రాధమ్మ,తలారి ఆంజనేయు,నరసప్ప, మెంబర్లు నరసింహా, నభీ సాబ్,సోమనాథ్,లక్ష్మన్న ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని రైతన్నల శ్రేయస్సు కోసం కృషి చేసి,వారి సంక్షేమ అభ్యున్నతికి పాటు పడతామని మా శక్తినిమించి శ్రమిస్తామని తెలియజేస్తూన్నామన్నారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు చిన్న సిద్దయ్య,అడివప్ప గౌడ్,టిప్పుసుల్తాన్, రామలింగ, డా"రాజానందు,మాలపల్లి లక్ష్మన్న,చిన్న సిద్దయ్యా,ముకన్న,గిరి యువ యువ నాయకులు రామకృష్ణ రెడ్డి,సతీష్ నాయుడు, సురేష్ నాయుడు,రాకేష్ రెడ్డి,కగ్రైబసన్న గౌడ్,లక్కే గోవిందు,నరసప్ప ,గొట్టయ్య, షబ్బీర్,శంకర్,మొదలగు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
మంగళవారం జూలై 01 2025

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ ని కలిసిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి




కల్లూరు, జూన్ 30 (శ్రీచక్ర): కల్లూరు అర్బన్ 19వ వార్డు గణేష్ నగర్ లోని పులే అంబేద్కర్ నగర్ కాలనీలో గత 24 సంవత్సరాల నుంచి నివాసముంటున్న పేద ప్రజలను కర్నూలు మున్సిపాలిటీ అధికారులు, గవర్నమెంట్ అధికారులు వారిని కాలిచేయించాలి అని అక్కడ నివసిస్తున్న 300 మంది స్థానిక ప్రజలకు తాగడానికి నీళ్ల రాకుండా.. మంచినీటి బోర్లను తీసి వేయించడం అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ ని కలిసి వారికి అన్ని సదుపాయాలు మరొకచోట కల్పించిన తర్వాతనే. తగు నిర్ణయం తీసుకోవాలి అని... వారికి మంచినీరు మిగతా సదుపాయాలు కల్పించాలని. కమిషనర్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 19వ వార్డు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## పదవి వీరమణ పొందిన 9 మంది పోలీసులను సన్మానించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, జూన్ 30 (శ్రీచక్ర): సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్బంగా సోమవారం పదవి వీరమణ పొందిన డిపిఓ సూపరింటెండ్ - ఎస్ . బాగ్య లక్ష్మీ, పత్తి కొండ ఎస్సై - ఎస్.టి. జమీర్, ఆదోని పిసిఆర్ ఎస్సై - బి. శ్రీరాములు, డిటిసి కర్నూలు ఎస్సై - సి. వెంకట రమణ, ఎఆర్ ఎస్సై - బి. శ్రీనివాసులు , ఎఆర్ ఎస్సై - ఎమ్. బందే నవాజ్, కర్నూలు పిసిఆర్ ఎఎస్సై - పి.ఆర్ . సులోచన రాణి, ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ వి. గోవిందరాజులు, ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ డి. హుస్సేనయ్య లను జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, ఏ ఆర్ డిఎస్పీ భాస్కర్ రావు , స్పెషల్ బ్రాంచ్ సిఐ లు కేశవ రెడ్డి, తేజ మూర్తి, ఆర్ ఐ లు జావేద్ , నారాయణ, సోమశేఖర్ నాయక్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.


## సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, జూన్ 30 (శ్రీచక్ర): ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని, ఒకవేళ జాప్యం జరుగుతుంటే దానికి కారణాలేంటో సంబంధిత అర్జీదారుడికి స్పష్టంగా వివరించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యిడెడ్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ...

వెల్దుర్తి జూన్ 30 (శ్రీ చక్ర) : స్థానిక వెల్దుర్తి పట్టణంలోని ఎస్సీ కాలనీ కి చెందిన ఎయిడెడ్ పాఠశాలను సోమవారం ఎంఈఓ రమేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరానికి కేటాయించిన స్కూల్ యూనిఫామ్, బ్యాగ్స్, బుక్స్ వినియోగించుకోవాలని అన్నారు. గత విద్య సంవత్సరానికి చెందిన యూనిఫామ్ ను ధరించకూడదని తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల హాజరు నమూనా రెగ్యులర్ గా ఆన్లైన్ చేయాలని ఉపాధ్యాయురాలుకు సూచించారు. విద్యార్థులు ఎక్కువగా ఉన్నందువలన ఇంకో ఉపాధ్యాయురాలు కేటాయించాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా మిడ్ డే మీల్స్ విద్యార్థిలకు సక్రమంగా రుచికరంగా వడ్డించాలని మెనూ పాటించాలని తెలిపారు. లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## డెంగ్యూ వ్యాధి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోండి

### దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టే విధంగా చర్యలు చేపట్టండి :జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య



కర్నూలు, జూన్ 30 (శ్రీచక్ర): డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జాతీయ డెంగ్యూ మాసోత్సవాలకి సంబంధించిన వాల్ పోస్టర్ ను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నీటి నిల్వ ఎక్కడంటే అక్కడ ఉండడంతో వివిధ రకాల దోమలు పెరుగుతాయని, వీటి ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవడంతో దోమలు గుడ్లు పెట్టకుండా ఉంటాయన్నారు. పారిశుధ్యం, ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్ పనులు ప్రతి గ్రామంలో జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.. ఇంటి పరిసరాల్లో కొబ్బరి బొండాలు, పాత టైర్లు, ఖాళీ డబ్బాలు, రాతిరుబ్బరోళ్ళు, పనికి రాని ఎయిర్ కూలర్స్ ఉంచుకోవడం వల్ల నీరు చేరి దోమలు పుట్టే అవకాశం ఉంటుందన్నారు. ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. రోడ్ల మీద గుంతలు ఉన్న చోట నీరు చేరి మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున అటువంటి చోట నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పైప్ లైన్లు లీకేజీ ఉన్న ప్రదేశాల్లో ఫ్లష్ వాటర్ లో మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున పైప్ లైన్ లీకేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, జూన్ 30 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 135 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఇన్ స్టాగ్రాంలో ఛాటింగ్, వీడియో కాల్స్ చేస్తూ రెండున్నర సంవత్సరాల నుండి పరిచయం ఉంది. నేను లండన్ లో హోటల్ మేనేజర్ గా పని చేస్తున్నాను. కడప జిల్లాకు చెందిన ఒక మహిళ చెన్నైలోని ఇన్ఫోటెక్ లో ఉద్యోగం చేస్తూ ప్రేమించి నట్లు నమ్మించింది, పెళ్ళి చేసుకుంటానని చెప్పింది. ఇరు కుటుంబాలతో బాగా పరిచయం అయింది. డబ్బులు పొదుపు చేసుకుందామని బంగారు , గోల్డ్ కాయిన్స్ వంటివి మొత్తం రూ. 35 లక్షలు తీసుకున్నదని, నేను లండన్ నుండి జూన్ 4న కర్నూలుకు రావడం జరిగింది. జూన్ 5 నుండి నా మొబైల్ నెంబర్ ను బ్లాక్ చేసి మోసం చేసిందని కర్నూలు కొత్తపేటకు చెందిన మునీర్ అహమ్మద్ ఖురేషి ఫిర్యాదు చేశారు. కర్నూలుకు చెందిన ఇద్దరు వ్యక్తులు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో జూనియర్



అసిస్టెంట్, వార్డెన్ ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ. 6 లక్షలు తీసుకొని మోసం చేశారని మంత్రాలయం, మండలం , రచ్చుమర్రి గ్రామానికి చెందిన రాజు, మునిస్వామి ఫిర్యాదు చేశారు. పూణేలో గీకి వర్క్స్ అసోసియేట్ ఇంజనీరింగ్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని, సంవత్సరానికి 5 లక్షల ప్యాకేజి అని, కడపకు చెందిన అశోక్ కుమార్ రూ. 1 లక్ష 50 వేలు తీసుకొని నకిలీ అపాయింట్ మెంట్ లెటర్ ఇచ్చి, బోర్డు మీటింగ్ , ప్రాజెక్ట్ వర్క్ చేయించి, ట్రైనింగ్ ఇప్పించి మోసం చేశాడని కర్నూలు, మాధవి నగర్ కు చెందిన చంద్రకళ ఫిర్యాదు చేశారు. నా కుమారుడు మధు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి రోజూ వాటిని తీసుకుంటూ తల్లిదండ్రులు అని కూడా చూడకుండా కొడుతూ , వీధిలోని మహిళలను వేధిస్తున్నాడని కల్లూరు మండలం, శివప్ప నగర్ కు చెందిన బోయ రాజమ్మ ఫిర్యాదు చేశారు. జిషింత్ రాణి, శ్రేయస్ లు కలిసి మా ఇద్దరి పిల్లలకి బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ. 4 లక్షల 30 వేలు తీసుకొని బోగస్ కంపెనీలో ఉద్యోగం ఇప్పించి మోసం చేశారని కర్నూల్ , ఉద్యోగ నగర్ చెందిన ఆర్ . ప్రకాష్ రాజు ఫిర్యాదు చేశారు.గత 30 ఏళ్ళుగా ఉన్న రస్తాను ప్రస్తుతం మూసేసి చేసి మమ్మల్నినానా రకాలుగా ఇబ్బందులు పెడుతున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తుగ్గలి మండలం , రాతన గ్రామానికి చెందిన ఆవుల బుడ్డన్న ఫిర్యాదు చేశారు. పత్తికొండ కోర్టు లో ఇంజక్షన్ ఆర్డర్ పెండింగ్ లో ఉన్నా నా పొలంలోకి అక్రమంగా చొరబడి ఆటంకాలు కలిగిస్తున్నారని తుగ్గలి మండలం, తుగ్గలి గ్రామం కు చెందిన మంగలి రంగమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మహిళా పిఎస్ డిఎస్పి శ్రీనివాసాచారి, సీఐ లు పాల్గొన్నారు.

## ఆర్టీసీడిపోలోరిటైర్డ్ఉద్యోగులకుఘనసన్మానం,

ఎమ్మిగనూరు,జూన్, 30( శ్రీ చక్ర ): ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఆరు మంది డ్రైవర్లు ఒకే రోజే రిటైర్మెంట్ కావడంతో వారిని ఆర్టీసీ యూనియన్ కార్మికులు, వివిధ సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు. వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు రుద్ర గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ కి నాకు చాలా సత్స సంబంధాలు ఉన్నాయని తెలిపారు.ఇదివరకు నేషనల్ మజ్దూర్ యూనియన్ కు నేను గౌరవాధ్యక్షుడిగా వ్యవహరించాలని తెలిపారు.చాలామంది మేము చిన్నగా ఉన్నప్పుడు టీచర్లు రిటైర్డ్ అయితే కట్ట పట్టుకుని వచ్చి కార్యక్రమానికి హాజరై రిటైర్డ్ అయ్యే వారిని ఎమ్మిగనూరు డిపోలో డ్రైవర్ గా పనిచేసి వీరందరూ ఇంకా ఆయురారోగ్యాలతో ఉన్నారని వీరిని చూస్తే ఇంకా డ్రైవర్ ఉద్యోగానికి రిటైర్మెంట్ అయిన ఉద్యోగులందరూ అర్హులుగానే ఉన్నట్లు ఉన్నారని తెలిపారు.దేవుడు వీరికి మరీ ఆయురారోగ్యాలు ప్రసాదించి చల్లగా చూడాలని దీవించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మద్లేటి నాయుడు, హిట్లర్కు పంపాపతి, ఇన్చార్జి సీఐ ఎల్లప్ప, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో అధ్యక్ష,కార్యదర్శి ఎస్. ఎం. రఫిక్, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎం .ఎస్ .వాసులు హెడ్ కానిస్టేబుల్ నారాయణ, మెకానిక్ మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో. దాదాపుగా 39 సంవత్సరాలు పనిచేసే రిటైర్డ్ అవుతున్నటువంటి బి.రంగన్న, ఏ. ఆనంద్ రాజు, యు. నరసయ్య, ఎన్. ఎస్. ఈరన్న, బి. రఫిక్, కె. నబి సాహెబ్ 6 మంది డ్రైవర్లు పదవీ విరమణ పొందారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు, గ్యారేజీ సిబ్బంది, పదవి విరమణ పొందిన వారి బంధుమిత్రులు,పాల్గొని పదవీ విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలి

### లాగిన్ లో వచ్చిన అర్జీలను పెండింగ్ లో లేకుండా చూడాలి జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య



కర్నూలు, జూన్ 30 (శ్రీచక్ర): అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 8, కర్నూలు ఆర్డీఓ వద్ద 3, పత్తికొండ ఆర్డీఓ వద్ద 3, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, కార్మిక శాఖ, ఐసిడిఎస్ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


## స్కూల్ బస్సులు కండీషన్‌లో ఉండాలి ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్



కర్నూలు, జూన్ 30 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల బస్సులు కండీషన్‌లో ఉండాలని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ ఎంవి రాజేందర్, ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో బస్సుల కండిషన్ ను పరిశీలించారు. డ్రైవర్లకు సిపిఆర్ గురించి, ప్రథమ చికిత్స గురించి తెలియజేశారు.పాఠశాల యాజమాన్యానికి సంబంధించిన బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన సీనియర్ డ్రైవర్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బస్సుల కండిషన్, టైర్లు, హెడ్‌లైట్‌లు బాగుండాలని, అత్యవసర సమయంలో పిల్లలు దిగడానికి వీలుగా బస్సు ఫుట్‌బోర్డు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఫస్ట్ ఎయిడ్ బాక్సు, అగ్నిమాపక రక్షణ పరికరాలు లేకపోతే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇవ్వ బోమని చెప్పారు. వాహనదారులు లైసెన్స్‌లు తప్పనిసరిగా పొందాల న్నారు.కర్నూలు నగరంకు చెందిన 40 స్కూల్ బస్సుల తనిఖీ చేసి, జి.ఓ. 286 ఎఫ్ లోని భద్రత ప్రమాణాలను, నిబంధనలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. సిపిఆర్, ప్రథమ చికిత్స గురించి స్కూల్ బస్సు డ్రైవర్లకు నేర్పించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## పట్టణంలోని జోరుగా ప్లాస్టిక్ అమ్మే నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు విజ్ఞప్తి,

ఎమ్మిగనూర్ ,జూన్ ,30( శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు పట్టణంలోని వివిధ దుకాణాలలో విచ్చలవిడిగా నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను అమ్ముతున్నా వారిని గుర్తించి తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలోని ప్లాస్టిక్ అమ్మకపు నిర్వాహకులపై తనిఖీలు నిర్వహించి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలోని పలు దుకాణాలలో నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను విచ్చలవిడిగా అమ్ముతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ రహిత ప్రదేశాలుగా తీర్చిదిద్దాలని కృషి చేస్తుంటే, దానికి భిన్నంగా ఎమ్మిగనూరు పట్టణంలో మాత్రం వ్యాపారస్తులు నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను ప్రతి ఒక్క దుకాణ కేంద్రాలలో ఎక్కువగా అమ్మకాలు జరుపుతున్నారని ఆరోపించారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు,గ్లాసులు, కప్పులు,వస్తువులు వలన పర్యావరణం దెబ్బ తినడంతో పాటు కాలుష్యం పెరిగిపోయి, మనుషులలో కూడా ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయని నిషేధిత ప్లాస్టిక్ వాడకం వలన జీవప్రాణులు అనారోగ్యాలకు గురి అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని తెలిపారు. అంతేకాకుండా ప్లాస్టిక్ వ్యర్థాల వలన చెత్తకుప్ప పేరుకుపోయి దుర్వాసన మరియు దోమలు బెడద ఎక్కువగా ఉంటుందనీ తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పట్టణంలోని పలు దుకాణ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి,నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను సీజ్ చేసి, ప్లాస్టిక్ కవర్ల అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ నాయకులు చందు,జాన్నీ, బుజ్జన్న,అనిల్,ప్రభు, అశోక్,వి జయ్ , [redacted]



## బాలికల వసతి గృహం 2 ఏర్పాటు చేయాలని ఎస్ఎంసి చైర్మన్ దాది పోగు రాజేష్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది



వెల్దుర్తి జూన్ 30 (శ్రీ చక్ర) వెల్దుర్తి పట్టణ కేంద్రమైన బాలికలవసతి గృహము 2 వసతి కల్పించాలని ఈరోజు జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఎస్ఎంసి చైర్మన్ దాదిపోగు రాజేష్ కలిసి ఇవ్వడం జరిగింది పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల లో 1100 పిల్లలు ఉన్నారు కొత్తగా 450 అప్లికేషన్లు హాస్టల్ కొరకు వచ్చియున్నారు ఈ విషయము ఈరోజు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది పీఎం శ్రీ బాలికల పాఠశాలలో బాలికల పాఠశాలలో 1150 మంది పిల్లలకు గాను ఇద్దరు స్కావెంజర్లు ఉండడం జరిగింది మరో ఇద్దరిని కేటాయించాలని కూడా గ్రీవెన్స్ లో ఇవ్వడం జరిగింది గవర్నమెంట్ 250 మంది పిల్లలకు ఒక స్కావెంజరుఏర్పాటు చేయడం జరిగింది బాలికల పాఠశాలలో 1150 మంది మాత్రం ఇద్దరు స్కావెంజర్లు ఉన్నారు ఇంకా ఇద్దరినీ వేయాలని ఎస్ఎంసి చైర్మన్ దాది పోగు రాజేష్ కలెక్టర్ గారికి గ్రీవెన్స్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద రోడ్డు వెడల్పు చేసేందుకు సహకరించాలి

### మెడికల్ కాలేజీ వద్ద షాపుల యజమానులతో మాట్లాడిన మంత్రి టి.జి భరత్






కర్నూలు, జూన్ 30 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద రోడ్డు వెడల్పు చేసేందుకు సహకరించాలని.. షాపుల యజమానులను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. మెడికల్ కాలేజీ బయట షాపులు ఉన్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. షాపుల నిర్వాహకులతో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. పలువురు మృతి చెందిన విషయాన్ని వారికి మంత్రి టి.జి భరత్ వివరించారు. ఈ షాపులు కోల్పోతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా షాపులు ఇస్తామని భరోసా ఇస్తున్న విషయాన్ని వివరించారు. 25 సంవత్సరాల పాటు నెలకు 300 రూపాయలు అద్దె చెల్లించేలా షాపులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కొన్నినెలలుగా ఈ విషయంపై తాను మాట్లాడుతున్నానని అయినప్పటికీ ఇంకా ఒప్పుకోకపోతే ఎలాగన్నారు. షాపులు కోల్పోయినా ప్రత్యామ్నాయం చూపుతున్నామని ఈ విషయంలో ఎలాంటి ఆందోళనవద్దని మంత్రి టి.జి భరత్ వారికి అర్థమయ్యేలా చెప్పారు. రోడ్డు విస్తీర్ణానికి సహకరించాలని ఆయన కోరారు.

# పీ4 కార్యక్రమం కింద నిర్మల చదువుకు సహకారం జాయింట్ కలెక్టర్ బి.నవ్య




కర్నూలు, జూన్ 30 (శ్రీచక్ర): రాష్ట్రంలోని పేద కుటుంబాలను ఆదుకోవాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పీ4 కార్యక్రమం కింద నిర్మల విద్యార్థినికి 21స్ట్ సెంచరీ ఐ.ఏ.యస్ అకాడమి హైదరాబాద్ వారు ఉచిత చదువు, వసతి, భోజన సదుపాయాలతో మూడు సంవత్సరాల డిగ్రీ, ఐ.ఏ.యస్ కోచింగ్ తో పాటు ఒక సంవత్సరం ప్రత్యేక అడ్వాన్స్ శిక్షణ ఇచ్చుటకు సహకారం అందించడానికి ముందుకు వచ్చింది. ఆదోని మండలం పెద్ద హరివనం గ్రామానికి చెందిన విద్యార్థిని నిర్మలది నిరు పేద కుటుంబం..ఆమె తల్లితండ్రులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు.. నిర్మల 2023లో పదవ తరగతి పరీక్షల్లో 600కు గాను 537 మార్కులు సాధించింది.. అయితే పై చదువులు చదివించడానికి ఆర్థిక స్థోమత లేక తల్లితండ్రులు బాల్య వివాహం చేసేందుకు ప్రయత్నంచారు.. విషయం తెలుసుకున్న అప్పటి కలెక్టర్ సృజన నిర్మలను చదివించేందుకు కృషి చేసి ఆస్పరి లోని కస్తూరిబా గాంధీ కళాశాలలో ఇంటర్మిడియట్ లో చేర్పించారు.. ఇంటర్ లో 1000 మార్కులకు గాను 966 తెచ్చుకొని ఔరా అనిపించింది. అయితే నిర్మల ఐపిఎస్ లక్ష్య సాధనే తన జీవితాశాయమని అందుకు తగిన చదువుకు సహకారం అందించాలని సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ ని కలిసి అభ్యర్థించింది. దీంతో ఆయన ఈ విషయాన్ని హైదరాబాద్ లోని 21వ సెంచరీ ఐ.ఏ.ఎస్ అకాడమి వారితో మాట్లాడి నిర్మలకు పీ 4 కింద ఉచిత విద్యను అందించాలని కోరగా డిగ్రీ ఉచిత చదువుతో పాటు , సివిల్స్ కోచింగ్ , వసతి, భోజన సదుపాయం ఉచితంగా అందించేందుకు అకాడమి చైర్మన్ కృష్ణ ప్రసాద్ ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ బి.నవ్య నిర్మల ను అభినందిస్తూ మంచిగా చదువుకుని ఐపిఎస్ కావాలని ప్రోత్సహించారు. ఇదేవిధంగా పీ 4 కార్య క్రమం క్రింద దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా నిరుపేదలకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు, తదుపరి ముఖ్య ప్రణాళిక అధికారి గారిని సీఈఓ సెట్కూరుని వెంటనే ఈ వివరాలు మొత్తం ఆన్లైన్ లో పి4 కార్యక్రమం క్రింద నమోదు చేయించాలని కోరారు. అనంతరం విద్యార్థిని నిర్మల మాట్లాడుతూ తన ఉన్నత చదువులకు, సహకరిస్తున్న ఎంపీ నాగరాజుకి, జాయింట్ కలెక్టర్ కి, 21 సెంచరీ ఐ.ఏ.యస్ అకాడమి వారికి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, సివిల్ సర్వీసెస్ లో తప్పక ఉత్తీర్ణత సాధిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమి చైర్మన్ కృష్ణ ప్రదీప్ , అకాడమి డైరెక్టర్లు వరుణ్, వేణు , సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ నిర్మల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో సమస్యలన్నీ త్వరగా పరిష్కరించాలి

**రోగులకు మెరుగైన వైద్యం అందాలి**
**విద్యుత్ సమస్య, ఫైర్ సమస్య లేకుండా చూసుకోవాలి**
**సీసీ కెమెరాలు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి**
**హాస్పిటల్‌లోని భవనాలు లీకేజీ సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలి**
**హాస్పిటల్ వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించిన మంత్రి టి.జి భరత్**





కర్నూలు, జూన్ 30 (శ్రీచక్ర): కర్నూలు ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. సోమవారం ప్రభుత్వ వైద్య కళాశాలలోని అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్యాధికారులు, సిబ్బందితో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో నిర్వహించిన అంశాల వారీగా చర్చించి వివరాలు అడిగారు.ప్రభుత్వాసుపత్రి లో నెలకొన్న సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌తో పాటు అధికారులను ఆయన ఆదేశించారు. ఆసుపత్రిలో విద్యుత్ సమస్య ఎక్కడా ఉండకూడదని చెప్పారు. ఏఎంసీ, గైనిక్ ఓటీ, సూపర్ స్పెషాలిటీ ఓటీల్లో యూపిఎస్ కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలక్ట్రికల్ పరికరాలన్నీ సీఎంసీ కిందకి తీసుకురావాలన్నారు. ఈ విషయంలో తాను ఉన్నతాధికారులతో మాట్లాడతానని మంత్రి తెలిపారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పెట్టాలని ఆదేశించారు. సెక్యూరిటీ విషయంలో రాజీపడొద్దన్నారు. పిజి హాస్టల్ వద్ద స్ట్రీట్ లైటింగ్, పెద్ద పెద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఐ హాస్పిటల్ లో ఫండ్స్ ఉన్నపటికీ పరికరాలు కొనుగోలు చేసేందుకు అనుమతులు కావాలని ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ మంత్రి దృష్టికి తీసుకొని రాగా.. జిల్లా కలెక్టర్ తో అనుమతులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక ఓల్డ్ సిటి వాసులకు ఎంతో ఉపయోగపడే గడియారం ఆస్పత్రిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చిన్నపిల్లల వైద్యుడితో పాటు గైనకాలజిస్టును గడియారం ఆస్పత్రికి కేటాయించాలని, ఇప్పటికిప్పుడు డిప్యుటేషన్‌పై అయినా అక్కడకు పంపాలని చెప్పారు. వైద్యులు అక్కడ అందుబాటులో ఉంటే ఆ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. గైనకాలజిస్ట్, చిన్నపిల్లల వైద్యుల నియామకానికి పేపర్ నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. రోగులకు మందులు బయట కొనాలని పలువురు సిబ్బంది పంపుతున్నారని వస్తున్న ఫిర్యాదులపై మంత్రి సీరియస్ గా స్పందించారు. ఇలా ఎవరైనా చేస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో నిత్యం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. హాస్పిటల్‌లో రోగులు, సహాయకులకు మరుగుదొడ్ల ఇబ్బందులు ఉండకూడదని మంత్రి చెప్పారు. అన్ని మరుగుదొడ్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. హాస్పిటల్‌లో ఉన్న జంగిల్ మొత్తం క్లీన్ చేయాలని ఆదేశించారు. టైం లైన్ పెట్టుకొని పని పూర్తి చేయాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. హాస్పిటల్ హద్దులు సర్వచేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో గ్రీనరీ పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారులకు సూచించారు. హాస్పిటల్‌లో అవసరమైన సిబ్బందిని రిక్రూట్ చేసుకునేందుకు నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ ప్రారంభించాలన్నారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రాల పనితీరుపై మంత్రి ఆరా తీశారు. సీటీ టెక్నిషియన్ కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్లు వారు తెలిపారు. ఈ విషయంపై తాను ఉన్నతాధికారులతో మాట్లాడతానని ఆయన చెప్పారు. హాస్పిటల్‌లో పార్కింగ్ స్థలాలను మెరుగుపరచాలని చెప్పారు. వైద్యులు, రోగులు, ఉద్యోగులు, విద్యార్థుల వాహనాలకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ ఉండాలన్నారు. ఇక హాస్పిటల్ లోని మొత్తం భవనాలను లీకేజీ ఉన్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. లీకేజీ సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా..వెంకటేశ్వర్లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, జి జి హెచ్ ఏఓ సింధు సుబ్రమణ్యం, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోయ బాషా వాలంటీర్ల సమస్య పరిష్కారం చేయండి



బుట్టాయిగూడెం జూన్ 30. ( శ్రీ చక్ర) బుట్టాయిగూడెం మండలం లో గత 18 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న బాషా వాలంటీర్లను ఆదుకోవాలని గిరిజన సంఘం మరియు డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 7ఐటీడీఏ పరిధిలో ఉన్న 1327మంది బాషా వాలంటీర్లకు కేవలం ఐదు వేల వేతనంతో కుటుంబం పోషణ ఎలా సాధ్యం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బాషా వాలంటీర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమవారం సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.ఎం. నాయక్ మరియు గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాషా వాలంటీర్లకు ప్రతి విద్య సంవత్సరం రెన్యూవల్ కొరకు జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాషా వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మాతృ భాషా ఆధారిత బహుభాషా విద్య పథకం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గత 2007 సంవతసరం నుండి విధులు నిర్వహిస్తున్నారని వారికి కేవలం ఐదు వేల రూపాయలు మాత్రమే గౌరవ వేతనంగా ఇస్తున్నారని ఇదే ఏ మాత్రం చాలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉఖూ లో ఎంపీపీ ఎస్. యుపిఎస్. జి ఈఎస్. జి యు పి ఎస్. పాఠశాలనందు ( ఎం టి బి. ఎంఎల్ఏ. టీచర్స్ ) మాతృ బహుభాష ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా మైదన ప్రాంతంలోని పాఠశాలలో కూడా సుగాలి,కొయా వంటి మాతృ బహుభాషాలోనే విద్యాను బోధిస్తున్నారని. ఆదే విధంగా గిరిజన ప్రాంతంలో సవర,కువి,కొండ, ఆదివాసి ఒరియా,కొయా,సుగాలి. వంటి స్థానిక మాతృ భాషలో విద్యార్థులకు బోధిస్తు తెలుగు ఇంగ్లీషు మరియు హిందీ వంటి భాషాలకు కూడా బోధిస్తున్నారని తెలిపారు. మాతృభాషా బోధించుట వలన చాలావరకు డ్రాప్ అవుట్స్ తగ్గి స్కూల్ వైపు విద్యార్థులు మగ్గుచూపుతున్నరన్నారు. మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1122 పాఠశాలలో మొత్తం గిరిజన మాతృభాషలోనే విద్య భోధన జరుగుతంది దీని వలన 1తరగతి నుండి 5తరగతి వరకు విద్యను బోధిస్తున్నారని. ఫలితంగా సుమారు 52 వేలమంది వరకు పిల్లలు డ్రాప్ అవుట్స్ తగ్గి పాఠశాల వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. రాష్ట్ర విభజన 2014 తరువాత కొంతకాలం రెన్యూవల్ చేయలేదు, మరల 2019 నుండి కొంతకాలం రెన్యూవల్ చేసి మరల 2022 విద్యా సంవతసరంలో రెన్యూవల్ చేయకుండా నిలిపివేశారు. గత ప్రభుత్వం చివరి విద్యా సంవత్సరంలో 2023లో ఎన్నికల ముందు ఎన్నో ధర్నాలు మరియు పోరాటాలు ఫలితంగా ఆగస్టు నుండి ఫిబ్రవరి వరకు రెన్యూవల్ చేయడం జరిగిందని, కానీ మరలా మార్చి మరియు ఏప్రిల్ నెలలోతీసివేయడం జరిగింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ విద్యా సంవత్సరం జులై నుండి మాకు రెన్యూవల్ చేశారని తెలిపారు. బాషా వాలంటీర్లు డీఎడ్. మరియు బీఈడీ.తో పాటు ఉపాధ్యాయ అర్హతా (టెట్ ) పరీక్ష ఉత్తీర్ణత పొంది ఉన్నారని, వీరిని కూడా సి ఆర్ టి.కాంట్రాక్టు ఉద్యోగస్థులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆదేవిదంగా ఉ.నా జీనీ:-3 పునరుద్దరించాలని, స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాషా వాలంటీర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కుంజ నవిన్, లలిత, నాగమణి, కిరణ్, సాగర్, భవాని, రోజా, ఉమా మహేశ్వరి, సాయి వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

### అర్జీల పరిష్కారంలో అలసత్వం సహించేది లేదు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





భీమవరం జూన్ 30( శ్రీచక్ర )ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సంబంధించి జిల్లా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేసి త్వరితగతిన పరిష్కారం తీసుకోవాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ తో పాటు,జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసి రెడ్డి, కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి కె సి హెచ్ అప్పారావు, జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 256 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో సంబంధిత శాఖల అధికారులు లాగిన్ లో పూర్తిస్థాయిలో పరిజ్ఞానాన్ని అవగాహన కలిగి ఉండాలని అధికారులును ఆదేశించారు. అర్జీదార్ల సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలన చేయాలన్నారు. మండల డివిజన్ స్థాయిలో స్వీకరించబడిన ఫిర్యాదుల పరిష్కారంలో సరైన జవాబుదారితనంతో ఉండాలి అన్నారు. పరిష్కరించిన అనంతరం సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వారు దృవీకరించబడిన అనంతరం ఫిర్యాదులను ముగించాలని మండల, డివిజన్ అధికారులకు సూచించారు. అలా చేయడం వలన సంబంధిత శాఖల అధికారులకు మండల స్థాయిలో జరిగే ఫిర్యాదులపై పూర్తి అవగాహన, వారు ఇచ్చిన ఎండాస్మెంటుపై క్వాలిటీ తెలుస్తుందని అన్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత కనబరచాలని అన్నారు. అర్జీలు రీఓపెన్ లేకుండా శ్రద్ధ వహించాలని అన్నారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి అలసత్వం వహించిన సహించేది లేదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత శాఖల అధికారులు ను ఆదేశించారు.అర్జీ దారి నుండి స్వీకరించిన ఫిర్యాదుల లో కొన్ని ఇలా ఉన్నాయి1) పెంటపాడు మండలం దర్శిపర్రు గ్రామానికి చెందిన బోడపాటి రమేష్ అర్జీ సమర్పిస్తూ, తనకు ఇద్దరు కుమార్తెలని నా పెద్ద కుమార్తె బోడపాటి గ్రిష్మ శ్రీ కి సెంటెఅన్స్ హైస్కూల్ తాడేపల్లిగూడెం నందు ఫ్రీ సీటు వచ్చిందని, స్కూల్ యాజమాన్యం అడ్మిషన్ ఇవ్వడానికి నిరాకరిస్తున్నారన్నారు. ఒక కిలోమీటర్ దూరంలో ఉంటే ఇస్తామన్నారు. మేము మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నామని దయచేసి నా కుమార్తెకు స్కూలు అడ్మిషన్ ఇప్పించాలని కోరారు.2) పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామానికి చెందిన దిద్ది శివాని, మాకు ఎటువంటి ఆస్తిపాస్తులు లేవని, అద్దె ఇంట్లో నివాసము ఉంటూ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నామని, తనకు ఇంటి స్థలం ఇప్పించాలని అర్జీ ఇచ్చారు.3) నరసాపురం పట్టణం ఎన్టీఆర్ కాలనీకి చెందిన బండి వెంకట నరసమ్మ అర్జీ సమర్పిస్తూ నాకు ఇద్దరు కుమారులని, కొత్త కాలనీ నందు ఉన్న స్థలంలో గృహం నిర్మించుకుని ఉంటున్నాని, నన్ను ఇంటి నుండి బయటకు గెంటేసారని నా ఇల్లు నాకు ఇప్పించాలని అర్జీ సమర్పించారు.4) వీరవాసరం మండలం కొణితవాడ గ్రామానికి చెందిన నరసన్న చెరువు నుండి కోడి గాంధీ అర్జీని సమర్పిస్తూ, మండలంలోని పంజా వేమవరం గ్రామంలో 1.2 ఎకరములు భూమి ఉన్నదని, కొలతలు చూపించగా 98 సెంట్లు మాత్రమే ఉందని, మిగిలిన 4 సెంట్లు సరిహద్దు భూముల్లో ఉన్నదన్నారు. రెండు సార్లు అధికారులకు ఫిర్యాదు చేయగా న్యాయం జరగలేదు. సర్వే చేయించి నా భూమి నాకు రికార్డు ప్రకారం కొలతలు అప్పచెప్పాలని ఫిర్యాదు చేశారు.5) ఇరగవరం మండలం కావలిపురం గ్రామానికి చెందిన తణుకు ప్రసాదరావు అర్జీ సమర్పిస్తూ, తాను పంచాయతీ వాచ్మెన్ గా పనిచేసి రిటైర్డ్ అయ్యానని 1/1/ 2024 నుండి పింఛన్ రావడం లేదన్నారు. కావున దయవుంచి పింఛను, ఏరియస్ వచ్చేలా చూడాలని కోరారు.6) ఉండి మండలం చినపులేరు గ్రామం నుండి ఎం. సత్యనారాయణ అర్జీనిస్తూ తాను 80 సెంట్లు చేపల చెరువు సాగు చేసుకుంటున్నానని, నా సరిహద్దు రైతు చేపల చెరువు సాగుకు మాత్రమే అనుమతి తీసుకుని ఉప్పునీటి రొయ్యలు సాగు చేయుచున్నందున సరిహద్దులో బలుసు గొయ్యి పాలెం గ్రామం నుండి కవురు ఝాన్సీ లక్ష్మి అర్జీ సమర్పిస్తూ, నాకు 50 సెంట్లు భూమి ఉన్నదని జాయింట్ ఎల్ పి ఎం వలన 3.42 ఎకరాలు భూమిగా చూపిస్తున్నది. అందు వల్ల తల్లికి వందనం పథకం నిలుపుదల చేశారని,సరిచేసి తల్లికి వందనం పథకం డబ్బులు ఇప్పించవలసిందిగా కోరారు.

# విధుల యందు నిబద్ధతతో 40 సంవత్సరములు పాటు ప్రభుత్వ సేవలను అందించటం గర్వకారణం..... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



భీమవరం జూన్ 30( శ్రీచక్ర )జిల్లాల విభజనలో భాగంగా పశ్చిమగోదావరి తొలి ఇన్చార్జ్ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిగా పనిచేసి సోమవారం పదవీ విరమణ పొందిన జి వి ఆర్ కె ఎస్ గణపతి రావు ను పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డి వీఆర్వో మొగలి వెంకటేశ్వర్లు దృశ్యాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ 40 సంవత్సరములు పాటు ప్రభుత్వ సర్వీసులో సేవలందించడం గర్వకారణం అన్నారు. అంకితభావంతో పనిచేస్తూ ఎటువంటి రీమార్కు లేకుండా పదవి విరమణ పొందడం అంటే మామూలు విషయం కాదని అని అన్నారు. ఆయనను సహచర అధికారులందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఉద్యోగంలో చేరిన ప్రతివారికి పదవీ విరమణ సర్వసాధారణమని జిల్లా బిసి అధికారిగా పని చేసి నేడు పదవి విరమణ పొందుతున్న గణపతి రావు పూర్తి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు మౌలిక వసతులు కల్పనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనిచేశారని వారి పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మొగలి వెంకటేశ్వర్లు, డ్వామా పి డి డా. కె.సిహెచ్ అప్పారావు, డీఈవో ఇ.నారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయ రాజు, జిల్లా ఖజానాధికారి గణపతి ఆయన సేవలను కొనియాడారు. పలువురు జిల్లా అధికారులు ఆయన అభినందించారు. జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిగా పదవి వివరణ చేసిన జి వి ఆర్ కె ఎస్ గణపతిరావు 1985 సంవత్సరంలో తూర్పుగోదావరి జిల్లా తుని హాస్టల్ వసతి గృహం అధికారిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ శాఖ డివిజన్ అధికారిగా, గణపవరం, నరసాపురం మండలాల్లోలో స్పెషల్ ఆఫీసర్ గా వివిధ హోదాల్లో పని చేసి పశ్చిమగోదావరి ఇంచార్జి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిగా పదవి విరమణ పొందటం జరిగినది. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రంగారావు మాస్టారు సేవలు మరువలేము పదవీవిరమణ సభలో పలువురు ప్రశంసలు



కాజులూరు , జూన్ 30(శ్రీచక్ర)పదవీవిరమణ అనేది ఉద్యోగానికి మాత్రమే కానీ జీవితానికి కాదని ,మిగిలిన శేష జీవితం అంతా కుటుంబ అభివృద్ధికి సమాజాభివృద్ధికి తోడ్పడాలని, సుదీర్ఘ కాలం పాటు రంగారావు మాస్టర్ అందించిన సేవలు మరువలేమని కోలంక ఎస్ డి వి ఆర్ ఆర్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ దంతులూరి అనంత వర్మ అన్నారు. సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులుగా గత 35 సంవత్సరాలుగా సేవలందించిన ఆయన నాలుగున్నర సంవత్సరాల పాటు ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేసిన మల్లి నిన్నుపూడి రంగారావు పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఎన్నోమెళకువలు నేర్పి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం లో రంగారావు చాలా కృషి చేశారని పలువురు ఈసంధర్బంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖకవి , విమర్శకులు దాట్ల దేవదానం రాజు ,పాఠశాల డైరెక్టర్ దంతులూరి కొండరాజు , విశ్రాంత హెచ్.ఎం . ఎస్ కే వీరభద్రరాజు , జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న, రెడ్డి నాయుడు ,మాజీ సహకార సంఘ అధ్యక్షులు భూపతిరాజు రామచంద్ర రాజు ఉపాధ్యాయుల స్టాఫ్ సెక్రటరీ రామ్మోహన్ ,వెలువలి రామం, వరదా వెంకట నాగేశ్వరరావు, కనుమూరి రామకృష్ణ, పలువురి విశ్రాంత ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్సులకు ఏరియా ఆసుపత్రిలో శిక్షణ

రామచంద్రపురం, జూన్ 30 (శ్రీచక్ర)రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ నందు రామచంద్రపురం డివిజన్ సంబంధించిన 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల స్టాఫ్ నర్స్ లకు జాతీయ వయోవృద్ధుల ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం, జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం, ఫిజియోథెరపీ కార్యక్రమంలో పై శిక్షణ కార్యక్రమమును ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ ఎస్.ప్రవీణ్ ప్రారంభించారు. ఈమేరకు సోమవారం వృద్ధుల ఆరోగ్యనికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి, సంరక్షణ, సహాయము ఆరోగ్య మౌలిక సదుపాయాలు కల్పించుట, వారినికి ఒకసారి ప్రత్యేక క్లినిక్ వారి కోసం కండక్ట్ చేయాలని తెలిపారు. ఫిజియోథెరపీలో వ్యాయామాలు చేయించుట, కోల్డ్ , హాట్ థెరపీ ద్వారా నొప్పిని, వాపుని తగ్గించవచ్చుని తెలిపారు. స్ట్రెస్ అనేది ఆలోచన ద్వారా వస్తుందని కోపం , నిరాశ వంటి భావోద్వేగాలు కలగకుండా యోగ, ధ్యానం వంటి పద్ధతులు పాటించాలని తెలిపారు. ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బి మేఘన , జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం టీం ఎస్ అనూష ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ చక్రధర్ రావు , నర్సింగ్ సూపర్డెంట్ జయప్రద , డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

### ( మీకోసం ) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు. నేటి పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 11 అర్జీల స్వీకరణ..






భీమవరం జూన్ 30( శ్రీ చక్ర )జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి , ఆదేశానుసారం సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు నిర్వహించారు. వివిధ రకాల సమస్యలతోవచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను అదనపు ఎస్పీ స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి శాశ్వత పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని అదనపు ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఆస్థి తగాదాలు,ఇతర పలు సమస్యలపై మొత్తం 11 అర్జీలను అదనపు ఎస్పీ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.వి.వి సత్యనారాయణ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ గా దిగ్విజయంగా ఒక సంవత్సరకాలం సర్వీస్ ను పూర్తి చేసుకున్న సందర్భంగా పలువురు నుండి శుభాకాంక్షలు అందుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి..







భీమవరం జూన్ 30( శ్రీ చక్ర)సోమవారం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, డ్వామ పిడి కేసి కేసిహెచ్ అప్పారావు, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, డీఈవో ఇ.నారాయణ తదితర జిల్లా అధికారులు కలెక్టర్ చదలవాడ నాగరాణితో కేక్ ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్, పలువురు జిల్లా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా నిరంతరం కృషి చేయడం, రెడ్ క్రాస్ కు పలువురు దాతల నుండి రక్త సేకరణకు ప్రోత్సహించడం, పలు సామజిక సేవా కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా రాష్ట్రస్థాయిలో రెడ్ క్రాస్ అవార్డు పొందడం గర్వకారణం అన్నారు. గత ఏడాది విజయవాడను ముంచెత్తిన వరదల సమయంలో జిల్లా నుండి పెద్ద ఎత్తున ఆహారం, మందులు, దుస్తులు తదితర సామాగ్రిని వరద బాధితులకు అందజేయడంతో పాటు, రాష్ట్రంలోనే అత్యధిక మొత్తాన్ని సుమారు రూ.1.20 కోట్లు నగదును వరద బాధితులకు అందజేసేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ కి జమ చేయడం ఎంతో ముదావహం అన్నారు. టీ.బీ వ్యాధిగ్రస్తులు 25 మంది రోగులను దత్తత తీసుకొని వారికి పౌష్టిక ఆహారాన్ని అందించేందుకుఆర్థిక సహాయం అందజేయడంలో వారి వారి దాతృత్వానికి కొలమానం అన్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్లో జరిగే పీజీఆర్ఎస్ కు వచ్చే ఫిర్యాదుదారులకు అల్పాహారం, సురక్షితమైన త్రాగునీరు అందించేలా కృషిచేసి వారి అభిమానాన్ని చూరగున్నారని కొనియాడారు. యోగ అభ్యాసనలో జిల్లా ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేసి రాష్ట్రస్థాయి అధికారుల మన్ననలు పొందారన్నారు.. జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి జిల్లా అధికారులు పుష్పగుచ్చాలు అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దుదాం:డా. చప్పిడి





రామచంద్రపురం, జూన్ 30 (శ్రీచక్ర)రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా దిద్దేందుకు మన వంతు కృషి చేద్దామని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ,డైరెక్టర్ కాకినాడ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు సోమవారం కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక బాలాజీ చెరువు సెంటర్ కాస్మోపాలిటన్ క్లబ్ నందు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆర్.ఎం.పి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ గ్రామస్థాయిలో వైద్య సేవలు అందిస్తూ ప్రజలతో మమేకమై ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న గ్రామీణ వైద్యులు రాష్ట్రంలో ప్రతి గ్రామంలోనూ ప్రజలకు ఆరోగ్య సమస్యలు, వాటికి తీసుకోవలసిన కనీస జాగ్రత్తలను గూర్చి అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం చేపట్టే ప్రజారోగ్య కార్యక్రమాల్లో ప్రతి గ్రామీణ వైద్యుడు పాలుపంచుకోవాలని తెలిపారు .ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇచ్చే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగిందని దానికి గ్రామీణ వైద్యుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జూలై 1వ తేదీ డాక్టర్స్ డేని పురస్కరించుకుని రూరల్ మెడికల్ ప్రాటిషనర్స్కు సి.ఎం.ఇ. వర్క్షాప్ జరిగింది. కార్యక్రమానికి సొసైటీ ప్రదాన కార్యదర్శి గునిపే శోభన్ బాబు స్వాగతం పలికారు. జి.జి.హెచ్. అనస్తీషియ హెచ్.ఒ.డి. డాక్టర్ ప్రసన్నకుమార్, ఆర్థోపెడిక్స్ నిపుణులు డాక్టర్ బొండా సూర్యరావు, చెస్ట్ ఫిజిషియన్ డా ముత్తా వంశీకృష్ణ, దంత వైద్యులు డా చైతన్య ముఖ్యఅతిధులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈసందర్భంగా డా ప్రసన్నకుమార్, డాక్టర్ బొండా సూర్యరావు, డాక్టర్ ముత్తా వంశీకృష్ణ, డాక్టర్ చైతన్య, డాక్టర్ చప్పిడి వెంక టేశ్వరరావులు మాట్లాడుతూ ప్రతి వైద్యుడు డా బి.సి. రాయ్ ను ఆదర్శంగా తీసుకుని సమాజంలో ఉత్తమ వైద్యులుగా ఎదగాలన్నారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్ లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు గ్రామీణ వైద్యులు కృషి చేయాలన్నారు. డాక్టర్ దే సందర్భంగా ప్రముఖ వైద్యులు డా?ప్రసన్నకుమార్, డా? సూర్యరావు, డా? వంశీకృష్ణ, డా? చైతన్య, సీనియర్ ప్రాక్టీషనర్స్ డా? సత్యనారాయణ, డా?చలం, డా. కృష్ణారావు, డా. పోలారావు, డా. ప్రసాద్ లను సాలువా కప్పి, పులమాలలు వేసి జ్ఞాపికను బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ట్రెజరర్ దంగేటి వెంకటరమణ,డా. కె. వి. వి. డా. సుధాకర్, డా. శ్రీను పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.



# మీకోసం లో ఎనిమిది అర్జీలు





రామచంద్రపురం, జూన్ 30 (శ్రీచక్ర) రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో 8 అర్జీలు వచ్చినట్లుగా ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు. ఈమేరకు ఈవిషయం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రీ ?సర్వే లో తప్పులు సరి చేయాలని రెండు,దారి మార్గము పాడు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఒకటి , పంచాయితీ నిధుల దుర్వియోగంపై రెండు, వ్యవసాయభూమి ఆన్ లైన్ లో పేరు మార్పు చేయాలని కోరుతూ మరోకటి, జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం ఏర్పటు చేయాలని కోరుతూ ఒకటి,గ్రామ సేవకులు న్యాయమైన కోరికలను పరిష్కరించాలనీ కోరుచూ ఒకటి మొత్తం 8 ధరఖాస్తు స్వీకరించి నట్లు పేర్కొన్నారు.

## రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయం వద్ద విలేకరులు నిరసన ధర్నా

### డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఆర్డీవోకు అందజేత.






రామచంద్రపురం, జూన్ 30( శ్రీచక్ర)రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద ఏపీయూడబ్ల్యూజే, నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, నియోజకవర్గం ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జర్నలిస్టు నిరసన ధర్నా నిర్వహించారు . ఈమేరకు సోమవారం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని, ఈనెల 28వ తేదీన హైదరాబాద్ మహా టీవీ కార్యాలయంపై దాడి చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కఠినంగా శిక్షించాలని ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉంటూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న జర్నలిస్టుల రక్షణ బాధ్యత ప్రభుత్వాలదే నని ప్రజాస్వామ్యంలో వ్యవస్థలపై దాడి చేయడం ప్రజాస్వామ్యం మనుగడకు తీరం నష్టం కలిగిస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఈసంధర్బంగా డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారిణి దేవరకొండ అఖిల కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో యూనియన్లకు అతీతంగా పలువురు వచ్చి సంఘీభావం తెలపడమే కాకుండా నిరసన కార్యక్రమం చేపట్టి ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పిచ్చాటూరు జూనియర్ కళాశాలకు గదులు,ప్రహరీ నిర్మాణానికి కసరత్తు

పిచ్చాటూరు,జూన్ 30(శ్రీచక్ర):ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చొరవతో పిచ్చాటూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ,తరగతి గదుల నిర్మాణానికి కసరత్తును ముమ్మరం చేశారు. సోమవారం సాయంత్రం సర్వ శిక్ష అభియాన్ జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరీశంకర్, ఏఎంఓ శివశంకర్ లతో కలిసి ఎమ్మెల్యే ఆదిమూలం పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించారు. 25 ఏళ్ల క్రితం అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ప్రస్తుత సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతులు మీదుగా 4 ఎకరాలు స్థలం కేటారించి ఈ జూనియర్ కళాశాల ప్రారంభించబడిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ కళాశాలకు కేవలం 4 తరగతి గదులు మాత్రమే ఉన్నాయని,ప్రహరీ కూడా లేకపోవడం వల్ల కళాశాల ఆవరణ రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు నిలయమైపోయిందని,వసతులు లేమిపై కళాశాల ప్రిన్సిపల్ వెంకట సుబ్బమ్మ ఎమ్మెల్యే,పీడీ కి వినతి పత్రం సమర్పించారు. తమ కళాశాల సజావుగా నిర్వహించేందుకు మరో నాలుగు తరగతి గదులు,ప్రహరీ నిర్మాణం తప్పనిసరి అని ప్రిన్సిపాల్ కోరారు. కళాశాల కు తరగతి గదులు, ప్రహరీ వంటి వసతులు కల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని,అందుకు కలెక్టర్, ఉన్నతాధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ మేరకు వసతులు కల్పించడానికి వినతి పత్రాన్ని ఎమ్మెల్యే సర్వ శిక్ష అభియాన్ పీడీ గౌరీశంకర్ కు అందించారు. ఎమ్మెల్యే సహకారంతో కళాశాలకు అదనపు గదులు, ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తామని ఎస్.ఎస్.ఏ పీడీ గౌరీ శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇళంగోవన్ రెడ్డి,పద్దు రాజు,ఎంఈఓ యుగంధర్ రాజు, హెచ్ ఎం గిరి ప్రకాష్,కళాశాల అధ్యాపకులు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## ఒక్క సెంచరీతోనే ఆగిపోకూడదు.. స్టార్ ప్లేయర్‌కు సంజయ్ మంజ్రేకర్ వార్నింగ్

భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో టెస్టు మ్యాచ్ బుధవారం నుంచి ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ కోసం భారత జట్టు ఆటగాళ్లు తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తున్నారు. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు 5 సెంచరీలు చేసినప్పటికీ ఆ మ్యాచ్‌లో భారత్ ఓడిపోయింది. ఈ నేపథ్యంలో ఒక టీవీ కార్యక్రమంలో మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ భారత జట్టు సీనియర్ ఆటగాళ్లకు ఒక హెచ్చరిక చేశారు.ఈ సందర్భంగా సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ .. "రిషబ్ పంత్ తన సూపర్ ఫామ్‌ను తదుపరి టెస్టులోనూ కొనసాగిస్తాడని నేను అనుకుంటున్నాను. అలాగే కేఎల్ రాహుల్ కూడా రాణిస్తాడని అనుకుంటున్నాను. రిషబ్ పంత్ టెస్ట్ క్రికెట్ ఆడటాన్ని ఆనందంగా చేస్తాడు. ఒకే టెస్టు మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీ చేయడం సాధారణ విషయం కాదు. ఒక బ్యాటర్ మానసికంగా చాలా బలంగా ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. రిషబ్ పంత్ 48 గంటల వ్యవధిలో దీన్ని సాధించాడంటే అతను గొప్ప ఆటగాడు. అంతే కాకుండా ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ క్రికెట్ టెస్ట్ క్రికెట్ ఆడటాన్ని రిషబ్ పంత్ ఆనందంగా స్వీకరిస్తున్నాడు.గత కొన్ని నెలలుగా



రిషబ్ పంత్ సరిగా ఆడలేదు. దీని వల్ల పంత్‌కు పరుగుల దాహం ఖచ్చితంగా ఉంటుంది. కాబట్టి ఈ సిరీస్ మొత్తం పంత్ తన ఫామ్‌ను కొనసాగిస్తాడని నేను ఆశిస్తున్నాను. అదే విధంగా జట్టులోని మరో సీనియర్ ఆటగాడు కూడా తన ఫామ్‌ను సిరీస్ మొత్తం కొనసాగించాలి" అని సంజయ్ మంజ్రేకర్ సూచించారు.అలాగే కేఎల్ రాహుల్ బాగా రాణిస్తాడని వివరించాడు. సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ..।"భారత క్రికెట్‌కు ఇప్పుడు కేఎల్ రాహుల్ చాలా ముఖ్యమైన ఆటగాడిగా మారిపోయాడు. కేఎల్ రాహుల్ కేవలం ఒక టెస్టులో మాత్రమే బాగా ఆడే ఆటగాడిగానో, లేదా ఒక సెంచరీ కొడితే చాలు అనుకునే ఆటగాడిగానో ఉండకూడదు. ఈ సిరీస్ మొత్తం కేఎల్ రాహుల్ అద్భుతంగా ఆడాలి" అని సంజయ్ మంజ్రేకర్ తెలిపారు.ఇండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో జులై 2 నుంచి జరగనుంది. వర్క్‌లోడ్ నేపథ్యంలో జస్ప్రీత్ బుమ్రా రెండో మ్యాచ్‌లో అందుబాటులో ఉండకపోవచ్చని సమాచారం. ఇంగ్లండ్ జట్టులో స్థానం సంపాదించుకున్న జోఫ్రా ఆర్చర్ రెండో టెస్ట్ మ్యాచ్ ద్వారా టెస్ట్ క్రికెట్‌లోకి మళ్లీ వచ్చే అవకాశం ఉంది.

## 41 ఏళ్ల ఫాఫ్ డుప్లెసిస్ విధ్వంసం.. టెక్సాస్ సూపర్ కింగ్స్‌దే విజయం

మేజర్ లీగ్ క్రికెట్ 2025లో భాగంగా డల్లాస్ వేదికగా ముంబై ఇండియన్స్ న్యూయార్క్, టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్ లో టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టు 39 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 223 పరుగులు చేసింది. టెక్సాస్ సూపర్ కింగ్స్ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్(103) రికార్డు శతకాన్ని సాధించాడు. ఫాఫ్ డుప్లెసిస్ 53 బంతుల్లో 194.34 స్ట్రైక్ రేట్‌తో 103 పరుగులు చేశారు. ఈ విధ్వంసకర ఇన్నింగ్స్‌లో ఫాఫ్ డుప్లెసిస్ 9 సిక్సర్లు, 5 ఫోర్లు బాదాడు. ఫాఫ్ డుప్లెసిస్ మేజర్ లీగ్ క్రికెట్‌లో ఒక రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.ముంబై ఇండియన్స్ న్యూయార్క్ కెప్టెన్ నికోలస్ పూరన్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. కానీ టెక్సాస్ సూపర్ కింగ్స్ వారి నిర్ణయాన్ని తప్పు అని నిరూపించింది. 3 పరుగులకే తొలి వికెట్ పడిపోయిన తర్వాత



కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ మెరుపు వేగంతో బ్యాటింగ్ ప్రారంభించి 103 పరుగులు చేశాడు. మేజర్ లీగ్ క్రికెట్‌లో అత్యధిక శతకాలు సాధించిన బ్యాటర్‌గా ఫాఫ్ డుప్లెసిస్ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ సెంచరీ మేజర్ లీగ్ క్రికెట్ లీగ్‌లో ఫాఫ్ డుప్లెసిస్‌కు మూడో శతకం కావడం గమనార్హం.ఫాఫ్ డుప్లెసిస్ జులై 13న తన 41వ పుట్టినరోజు జరుపుకోనున్నాడు. ఈ వయసులో ఫాఫ్ డుప్లెసిస్ ఈ విధ్వంసకర ఇన్నింగ్స్‌ను చూసి అందరూ ప్రశంసిస్తున్నారు. ఇది ఈ సీజన్‌లో ఫాఫ్ డుప్లెసిస్ రెండో శతకం. ఒక సెంచరీ 2024లో సాధించాడు. డుప్లెసిస్ ఇప్పటి వరకు మేజర్ లీగ్ క్రికెట్‌లో 22 మ్యాచ్‌లు ఆడి 783 పరుగులు చేశాడు.లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కీరన్ పొలార్డ్ ఎంఐ న్యూయార్క్ తరఫున అత్యధికంగా 70 పరుగులు చేశాడు. పొలార్డ్ 39 బంతుల్లో ఆడిన ఈ ఇన్నింగ్స్‌లో 5 సిక్సర్లు, 5 ఫోర్లు బాదాడు. ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన క్వింటన్ డికాక్(35), నికోలస్ పూరన్(8) పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడలేకపోయారు. ఎంఐ న్యూయార్క్ ఇన్నింగ్స్ 184 పరుగులకే ముగిసింది. టెక్సాస్ సూపర్ కింగ్స్ 39 పరుగుల తేడాతో మ్యాచ్ గెలిచింది. ఫాఫ్ డుప్లెసిస్ సారథ్యంలోని టెక్సాస్‌కు ఇది ఐదో విజయం, అయితే ఎంఐ న్యూయార్క్ జట్టు ఇది ఆరో ఓటమి. ఈ విజయంతో టెక్సాస్ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. పాయింట్ల పట్టికలో ఎంఐ న్యూయార్క్ ఐదో స్థానంలో ఉంది. టెక్సాస్ సూపర్ కింగ్స్ 10 పాయింట్లతో మూడో స్థానంలో ఉంది.ఎఔఅ లబ ఇఔఉ: బుమ్రా, కరుణ్ నాయర్ ఔట్.. ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్ ఆడే భారత జట్టు ఇదే!ఎఔఅ లబ ఇఔఉ: బుమ్రా, కరుణ్ నాయర్ ఔట్.. ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్ ఆడే భారత జట్టు ఇదే!మొదటి స్థానంలో శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ ఉంది, ఈ జట్టు 7 మ్యాచ్‌లలో 6 గెలిచి 1 ఓడిపోయింది. వాషింగ్టన్ ఫ్రీడమ్ రెండవ స్థానంలో ఉ ంది, అది కూడా 7 మ్యాచ్‌లలో 6 గెలిచింది. రెండింటికీ 12-12 పాయింట్లు ఉన్నాయి, కానీ నెట్ రన్ రేట్ ఆధారంగా యూనికార్న్స్ ముందుంది.నాల్గవ స్థానంలో సియాటెల్ ఆర్కస్ ఉంది, అది 7 మ్యాచ్‌లలో 2 గెలిచింది. లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్ పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది, అది 7 మ్యాచ్‌లలో కేవలం 1 గెలిచింది.

## క్రికెట్‌లో మొత్తం 9 రకాల డక్ అవుట్లు ఉన్నాయని మీకు తెలుసా? అవేంటంటే..?

డక్ అవుట్, గోల్డెన్ డక్.. సాధారణంగా క్రికెట్‌లో ఓ బ్యాటర్ పరుగులేమీ చేయకుండా సున్నాకి అవుట్ అయితే అతను డకౌట్ అయినట్లు భావిస్తారు. అలాగే ఎదుర్కొన్న తొలి బంతికే అవుటైతే దాన్ని గోల్డెన్ డక్ అభివర్ణిస్తాడు. ఇలా డక్ అవుట్లు క్రికెట్ 9 రకాలు ఉన్నాయనే సంగతి బహుషా చాలా మంది క్రికెట్ అభిమానులకు కూడా తెలియకపోవచ్చు. మరి ఆ 9 రకాట డకౌట్లు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. డక్ అవుట్, గోల్డెన్ డక్.. సాధారణంగా క్రికెట్‌లో ఓ బ్యాటర్ పరుగులేమీ చేయకుండా సున్నాకి అవుట్ అయితే అతను డకౌట్ అయినట్లు భావిస్తారు. అలాగే ఎదుర్కొన్న తొలి బంతికే అవుటైతే దాన్ని గోల్డెన్ డక్ అభివర్ణిస్తాడు. ఇలా డక్ అవుట్లు క్రికెట్ 9 రకాలు ఉన్నాయనే సంగతి బహుషా చాలా మంది క్రికెట్ అభిమానులకు కూడా తెలియకపోవచ్చు. మరి ఆ 9 రకాట డకౌట్లు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.ఫస్ట్ ది డకౌట్ గురించి మీకు తెలిసిందే. జీరోకి అవుట్ అయితే దాన్ని డకౌట్‌గా పేర్కొంటారు. ఒక రెండోది గోల్డెన్ డక్.. బ్యాట్స్‌మన్ ఎదుర్కొన్న మొదటి బంతికే అవుట్ అయితేనే గోల్డెన్ డక్ అని అంటారు. అతను 1 బంతికి 0 పరుగులు చేసి ఏ విధంగా అవుటైనా గోల్డెన్ డక్‌గా పేర్కొంటారు. ఫస్ట్ ది డకౌట్ గురించి మీకు తెలిసిందే. జీరోకి అవుట్ అయితే దాన్ని డకౌట్‌గా పేర్కొంటారు. ఒక రెండోది గోల్డెన్ డక్.. బ్యాట్స్‌మన్ ఎదుర్కొన్న మొదటి బంతికే అవుట్ అయితేనే గోల్డెన్ డక్ అని అంటారు. అతను 1 బంతికి 0 పరుగులు చేసి ఏ విధంగా అవుటైనా గోల్డెన్ డక్‌గా పేర్కొంటారు.3- సిల్వర్ డక్: ఒక బ్యాట్స్‌మన్ తన ఇన్నింగ్స్‌లోని రెండవ బంతికి సున్నా పరుగుల వద్ద అవుట్ అయితే దాన్ని సిల్వర్ డకౌట్ అంటారు. 4- బ్రాంచ్ డక్: ఒక బ్యాట్స్‌మన్ తన ఇన్నింగ్స్‌లోని మూడవ బంతికి ఖాతా తెరవకుండానే అవుట్ అయితే దాన్ని బ్రాంచ్ డక్ అంటారు. అంటే.. అతను మూడు బంతులు ఎదుర్కొని పరుగులేమీ చేయకుండా ఏ విధంగా అవుటైనా దాన్ని బ్రాంచ్ డక్‌గా పేర్కొంటారు. 3- సిల్వర్ డక్: ఒక బ్యాట్స్‌మన్ తన ఇన్నింగ్స్‌లోని రెండవ బంతికి సున్నా పరుగుల వద్ద అవుట్ అయితే దాన్ని సిల్వర్ డకౌట్ అంటారు. 4- బ్రాంచ్ డక్: ఒక బ్యాట్స్‌మన్ తన ఇన్నింగ్స్‌లోని మూడవ బంతికి ఖాతా తెరవకుండానే అవుట్ అయితే దాన్ని బ్రాంచ్ డక్ అంటారు. అంటే.. అతను మూడు బంతులు ఎదుర్కొని పరుగులేమీ చేయకుండా ఏ విధంగా అవుటైనా దాన్ని బ్రాంచ్ డక్‌గా పేర్కొంటారు.3- సిల్వర్ డక్: ఒక బ్యాట్స్‌మన్ తన ఇన్నింగ్స్‌లోని రెండవ బంతికి సున్నా పరుగుల వద్ద అవుట్ అయితే దాన్ని సిల్వర్ డకౌట్ అంటారు. 4- బ్రాంచ్ డక్: ఒక బ్యాట్స్‌మన్ తన ఇన్నింగ్స్‌లోని మూడవ బంతికి ఖాతా తెరవకుండానే అవుట్ అయితే దాన్ని బ్రాంచ్ డక్ అంటారు. అంటే.. అతను మూడు బంతులు ఎదుర్కొని పరుగులేమీ చేయకుండా ఏ విధంగా అవుటైనా దాన్ని బ్రాంచ్ డక్‌గా పేర్కొంటారు. 3- సిల్వర్ డక్: ఒక బ్యాట్స్‌మన్ తన ఇన్నింగ్స్‌లోని రెండవ బంతికి సున్నా పరుగుల వద్ద అవుట్ అయితే దాన్ని సిల్వర్ డకౌట్ అంటారు. 4- బ్రాంచ్ డక్: ఒక బ్యాట్స్‌మన్ తన ఇన్నింగ్స్‌లోని మూడవ బంతికి ఖాతా తెరవకుండానే అవుట్ అయితే దాన్ని బ్రాంచ్ డక్ అంటారు. అంటే.. అతను మూడు బంతులు ఎదుర్కొని పరుగులేమీ చేయకుండా ఏ విధంగా అవుటైనా దాన్ని బ్రాంచ్ డక్‌గా పేర్కొంటారు.7- పెయిర్ డక్: ఒక బ్యాట్స్‌మన్ టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో డకౌట్ అయితే, దానిని పెయిర్ డక్ అంటారు. అంటే, అతను మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయి, రెండవ ఇన్నింగ్స్‌లో కూడా డకౌట్ అయితే, దానిని పెయిర్ డక్ అవుట్ అంటారు. 8- కింగ్ పెయిర్ డక్: ఒక టెస్ట్ లో రెండు ఇన్నింగ్స్ లలో ఎదుర్కొన్న మొదటి బంతికే బ్యాట్స్ మాన్ అవుట్ అయితే, దానిని కింగ్ పెయిర్ డక్ అవుట్ అంటారు. 7- పెయిర్ డక్: ఒక బ్యాట్స్‌మన్ టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో డకౌట్ అయితే, దానిని పెయిర్ డక్ అంటారు. అంటే, అతను మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయి, రెండవ ఇన్నింగ్స్‌లో కూడా డకౌట్ అయితే, దానిని పెయిర్ డక్ అవుట్ అంటారు.

## అర్ష్‌దీప్ సింగ్, మోర్నే మోర్కెల్ మధ్య చిచిఇ ఫైట్?.. వైరల్ వీడియో వెనుక ఉన్న నిజమిదే?



ఇండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ జరుగుతోంది. ఈ సిరీస్‌లో మొత్తం 5 టెస్ట్ మ్యాచ్‌లు ఆడబడతాయి. సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో టీమిండియా ఓటమిని చవిచూసింది. ఈ ట్రోఫీలో భాగంగా భారత జట్టు ప్రాక్టీస్ సెషన్ సమయంలో కొన్ని సరదా క్షణాలు కనిపించాయి. యువ బౌలర్లు అర్ష్‌దీప్ సింగ్, ఆకాష్ దీప్‌లు బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్‌తో సరదాగా కనిపించారు. ఆదివారం సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అయింది. ఇందులో మోర్నీ మోర్కెల్ అర్ష్‌దీప్ సింగ్, ఆకాష్ దీప్‌లతో చిచిఇ-స్టైల్‌లో కుస్తీ పడుతూ కనిపించారు.ఈ వీడియో వైరల్ అయిన తర్వాత బీసీసీఐ కూడా ఈ వీడియోను తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది. బీసీసీఐ పోస్ట్ చేసిన ఈ వీడియోలో అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు ఈ ముగ్గురూ చిచిఇ-స్టైల్‌లో ఎందుకు కుస్తీ పడుతున్నారో వెల్లడించారు. బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ ప్రాక్టీస్ సెషన్‌ను ముగించడానికి ఇది ఒక కొత్త మార్గమని అర్ష్‌దీప్ సింగ్ వెల్లడించారు. మోర్నే మోర్కెల్ ప్రతి రోజు ప్రాక్టీస్ సెషన్ ముగియగానే, తాను వారిని 'పిన్ అవుట్' చేస్తానని, ఆ తర్వాత ఇంక ప్రాక్టీస్ ఉండదని చెప్పాడని అర్ష్‌దీప్ సింగ్ వెల్లడించారు.అర్ష్‌దీప్ సింగ్, ఆకాష్ దీప్‌లు నెట్స్‌లో బౌలింగ్ చేస్తూ కనిపించారు. ఇది ఇంగ్లాండ్‌తో జరిగే రెండో టెస్టులో పేస్ బౌలింగ్ విభాగంలో మార్పులు ఉండవచ్చని సూచిస్తోంది. అర్ష్‌దీప్ సింగ్‌కు ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో అరంగేట్రం చేసే అవకాశం లభించవచ్చు. జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. బర్మింగ్‌హామ్‌లో సుదీర్ఘమైన, కఠినమైన శిక్షణా సెషన్‌లలో అర్ష్‌దీప్ సింగ్ చెమటోడ్చడం కనిపించింది. అర్ష్‌దీప్‌కు భారత్ టెస్ట్ క్యాప్ నంబర్ 318 లభించవచ్చు. అర్ష్‌దీప్‌ను ఎంపిక చేస్తే, సాయి సుదర్శన్ తర్వాత ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో టెస్ట్ అరంగేట్రం చేసే రెండో భారత క్రికెటర్ అవుతాడు. అర్ష్‌దీప్ గతంలో ఇంగ్లాండ్‌లో కౌంటీ క్రికెట్ ఆడాడు. ఇది అర్ష్‌దీప్ సింగ్‌కు అక్కడి పరిస్థితులపై అనుభవాన్ని ఇస్తుంది.

## రంగంలోకి మాజీ లెజెండ్.. కొత్త వ్యూహంతో పాకిస్థాన్!



పాకిస్తాన్ క్రికెట్ జట్టు ప్రదర్శన చాలా కాలంగా పేలవంగా ఉంది. జట్టు నిరంతరం ఓటమిని ఎదుర్కొంటోంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు డబ్ల్యూటీసీ 2025-27 కొత్త సైకిల్‌ను దృష్టిలో ఉంచుకుని ఒక కీలక మార్పు చేసింది. బోర్డు అజహర్ మహమూద్‌ను పాకిస్థాన్ టెస్ట్ క్రికెట్ జట్టు తాత్కాలిక హెడ్ కోచ్‌గా నియమించింది. జాతీయ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా పనిచేసిన అజహర్ మహమూద్.. చాలా కాలంగా జట్టు వ్యూహాత్మక కోర్ బృందంలో కీలక సభ్యుడిగా ఉన్నారు. అజహర్ మహమూద్ పాకిస్థాన్ టెస్ట్ జట్టును ఉన్నత స్థాయికి తీసుకువెళ్తాడని.. ఆయన నాయకత్వంలో జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ 2025-27 సైకిల్‌లో బాగా రాణిస్తుందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు విశ్వసిస్తోంది. ఆయన కౌంటీ ఛాంపియన్‌షిప్ రికార్డు బాగానే ఉంది. అజహర్ మహమూద్ నాయకత్వంలోని జట్టు 2 టైటిళ్లను గెలుచుకుంది. ఆయన కూతురు కూడా ఇంగ్లండ్‌లోని క్లబ్‌లో క్రికెట్ ఆడుతున్నారు.50 ఏళ్ల అజహర్ మహమూద్ పాకిస్థాన్ క్రికెట్ జట్టు మాజీ క్రికెటర్. అజహర్ మహమూద్ టెస్ట్ కెరీర్ 4 సంవత్సరాలు, వన్డే కెరీర్ 11 సంవత్సరాలు కొనసాగింది. అజహర్ మహమూద్ 2003లో ఎబా ఖురేషీని వివాహం చేసుకున్నాడు. వీరిద్దరూ 1999 ప్రపంచకప్ సమయంలో కలుసుకున్నారు. అజహర్ మహమూద్ భార్య ఎబా ఖురేషీ బ్రిటీష్ పౌరురాలు. వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారి కుమార్తె ఇనా ఇంగ్లాండ్ మహిళా క్లబ్ సర్రే తరపున క్రికెట్ ఆడుతకుంది. అజహర్ స్వయంగా తన కుమార్తెకు క్రికెట్ శిక్షణ ఇచ్చాడు.అజహర్ మహమూద్ 1975 ఫిబ్రవరి 28న రావల్పిండిలో జన్మించాడు. అజహర్ ఆల్‌రౌండర్ కావడం గమనార్హం. అజహర్ మహమూద్ 1996లో అంతర్జాతీయ క్రికెట్‌లో వన్డేల్లో అరంగేట్రం చేశాడు. ఒక సంవత్సరం తర్వాత 1997లో టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. అజహర్ మహమూద్ టెస్ట్ కెరీర్ 4 సంవత్సరాలు, వన్డే కెరీర్ 11 సంవత్సరాలు కొనసాగింది. అజహర్ మహమూద్ 21 టెస్టులు, 143 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో వరుసగా 39, 123 వికెట్లు పడగొట్టాడు. వన్డేలలో 3 సార్లు 5 వికెట్ హాల్ సాధించాడు.

## ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డుపై జైస్వాల్ కన్ను.. 49 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టే ఛాన్స్

టీమిండియా యంగ్ బ్యాట్స్ మెన్ యశస్వి జైస్వాల్.. టెస్టు క్రికెట్ లో 49 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టి సరికొత్త రికార్డును నెలకొల్పేందుకు అడుగు దూరంలో ఉన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో అత్యంత వేగంగా 2,000 పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచే అవకాశం జైస్వాల్ ముందు ఉంది. ప్రస్తుతం భారత్-ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్ ల టెస్ట్ల సిరీస్ జరుగుతున్న సంగతి తెలిసిందే. లీడ్స్‌లోని హెడింగ్లీలో జరిగిన తొలి టెస్టులో జైస్వాల్ అద్భుతమైన సెంచరీ సాధించాడు. జూలై 2 నుంచి ప్రారంభం కానున్న రెండో టెస్టులోనూ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాలని జైస్వాల్ చూస్తాడు.జైస్వాల్ ఇప్పటివరకు 20 టెస్టుల్లో 52.86 సగటుతో 1,903 పరుగులు చేశాడు. లెజెండరీ సునీల్ గవాస్కర్ దాదాపు అర్ధ సెంచరీ బ్యాటింగ్ రికార్డును బద్దలు కొట్టడానికి అతను ఇప్పుడు కేవలం 97 పరుగుల దూరంలో ఉన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో 10,000 పరుగులు చేసిన తొలి క్రికెటర్ అయిన గవాస్కర్, 1976 ఏప్రిల్ 7 నుండి 12 వరకు పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో వెస్టిండీస్‌తో ఆడిన తన 23వ టెస్ట్‌లో 2,000 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. ప్రస్తుత భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ 24 టెస్ట్‌లలో ఈ ఘనత సాధించి జాబితాలో తదుపరి స్థానంలో ఉన్నాడు. రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్ వరుసగా 25వ టెస్ట్ మ్యాచ్‌లలో 2,000 పరుగులు పూర్తి చేశారు.అయితే, ఇన్నింగ్స్ పరంగా, ద్రావిడ్ 2,000 పరుగుల మైలురాయిని చేరుకున్న అత్యంత వేగవంతమైన భారతీయుడిగా కొనసాగుతున్నాడు. ఈ ఘనతను ద్రవిడ్ కేవలం 40 ఇన్నింగ్స్‌లలో చేరుకున్నాడు. అలాగే, సెహ్వాగ్ అక్టోబర్ 14, 2004న చెన్నైలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్ లో ద్రవిడ్ రికార్డును సమం చేశాడు. అదే సమయంలో గంభీర్ 43 ఇన్నింగ్స్‌ల్లో 2,000 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. ఇప్పటివరకు 38 ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్ చేసిన జైస్వాల్, ఇన్నింగ్స్ పరంగా ద్రవిడ్, సెహ్వాగ్ పేరిట ఉన్న రికార్డును కూడా బద్దలు కొట్టేందుకు సిద్ధమయ్యాడు.అయితే, ఓవరాల్ గా అత్యంత వేగంగా 2,000 పరుగులు చేసిన క్రికెటర్ గా డాన్ బ్రాడ్‌మాన్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. బ్రాడ్ మాన్ నవంబర్ 27, 1931న దక్షిణాఫ్రికాతో జరిగిన తన 15వ టెస్ట్ (22వ ఇన్నింగ్స్)లోనే ఈ మార్కును అందుకున్నాడు.

# మీ చర్మంలో ఈ మార్పులు ఉంటే మీకు ఖచ్చితంగా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది ..!




ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 42.5 మిలియన్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. ఈ సంఖ్య 2045 నాటికి 62.9 కోట్లకు పెరిగే అవకాశం ఉంది. డయాబెటిస్ దీర్ఘకాలిక వ్యాధి, ఇది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. శుభవార్త ఏమిటంటే మీరు సాధారణ జీవనశైలి మార్పులు మరియు సాధారణ మందులు వేసుకోవడం ద్వారా ఈ పరిస్థితిని నిర్వహించవచ్చు. నానితిని అష్ట్రజీనిణవబ ఎష్ట్రజీబి అజీని ఎనిటతిఇజీబివ ఆతిజీఎవబివబ టైప్ 2 డయాబెటిస్ ఉన్న కొంతమంది జీవనశైలిలో మార్పులు చేయడం ద్వారా తమ పరిస్థితిని మార్చుకున్నారని పేర్కొన్నారు. డయాబెటిస్ మీ చర్మంతో సహా శరీరంలోని అనేక భాగాలను ప్రభావితం చేస్తుంది. మీ చర్మంలో కొన్ని మార్పులు వచ్చినప్పుడు అది డయాబెటిస్‌కు సంకేతం కావచ్చు. మీకు ఈ మార్పులు ఉంటే వెంటనే షుగర్ పరీక్ష చేయాలి. చర్మంపై పసుపు, ఎరుపు లేదా గోధుమ పాచెస్ చర్మంపై పసుపు, ఎరుపు లేదా గోధుమ పాచెస్ స్కిన్ కండిషన్ నెక్రోబయోసిస్‌ను లిపోయిడికా అంటారు మరియు మొటిమలా కనిపించే గట్టి బంప్‌గా ప్రారంభమవుతుంది. ఇది పెరిగేకొద్దీ ఈ గడ్డలు గట్టిగా మరియు వాపు చర్మం పాచెస్ అవుతాయి. పాచెస్ ఎరుపు, పసుపు లేదా గోధుమ రంగులో ఉండవచ్చు. పాచ్ చుట్టూ చర్మం మెరిసేలా కనిపిస్తుంది, మీరు రక్త నాళాలను చూడవచ్చు మరియు ఇది దురద మరియు నొప్పిని కలిగిస్తుంది. మీ చర్మంపై ఇలాంటి పాచెస్ కనిపిస్తే వెంటనే రక్త పరీక్ష చేయించుకోండి. వెల్వెట్ లాగా అనిపించే ముదురు చర్మం పాచెస్ వెల్వెట్ లాగా అనిపించే ముదురు చర్మం పాచెస్ మీ మెడపైన మృదువైన మరియు ముదురు చర్మ పరిస్థితులు ఉంటే అది ప్రమాదకరమైన సంకేతం. చంకలు, పండ్లు లేదా మరెక్కడా మీ రక్తంలో ఇన్సులిన్ ఎక్కువగా ఉందని ఇది సూచిస్తుంది. ఈ పాచెస్ ప్రిడియాబయాటిస్ యొక్క సంకేతం. ఈ పరిస్థితికి వైద్యం పేరు అకాంతోసిస్ నైగ్రికాన్స్. బోర్డర్‌లైన్ డయాబెటిస్ అంటే ఏమిటి? హెచ్చరిక సంకేతాలు, ఈ ప్రమాదాన్ని తగ్గించడానికి మీరు తీసుకోవలసిన జాగ్రత్తలు బొబ్బలు బొబ్బలు ఇది చాలా సాధారణం కానప్పటికీ, కొన్ని సందర్భాల్లో, డయాబెటిస్ ఉన్నవారికి చర్మంపై బొబ్బలు కనిపిస్తాయి. మీరు పెద్ద పొక్కు లేదా చాలా బొబ్బలు కనుగొనవచ్చు. ఈ బొబ్బలు సాధారణంగా చేతులు, కాళ్ళు, కాళ్ళు మరియు ముంజేయిపై కనిపిస్తాయి మరియు తీవ్రమైన కాలిన తర్వాత కనిపించే బొబ్బలు లాగా కనిపిస్తాయి. కాలిన గాయాల వల్ల వచ్చే బొబ్బలు కాకుండా, ఇవి నొప్పిలేకుండా ఉంటాయి. గాయం నయం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది గాయం నయం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది అధిక రక్తంలో చక్కెర స్థాయిలు రక్త ప్రవాహం మరియు నరాల దెబ్బతినడానికి దారితీస్తుంది. పేలవమైన రక్త ప్రవాహం మరియు దెబ్బతిన్న సిరలు మీ శరీరానికి గాయాలను నయం చేయడం కష్టతరం చేస్తుంది. ఇది కాళ్ళకు ప్రత్యేకంగా వర్తిస్తుంది. ఈ బహిరంగ గాయాలను డయాబెటిక్ అల్సర్ అంటారు. బహిరంగ పుండ్లు మరియు గాయాల కోసం మీ పాదాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. ఓూూ ఖీఇంఆ : తెలియకుండా మీరు చేసే ఈ సాధారణ తప్పుల వల్లే డయాబెటిస్ వస్తుంది చాలా పొడి మరియు దురద చర్మం ఒక ఇరాకీ జూ లాటరీ గెలుచుకున్నాడు, భారతీయులు అతన్ని అనుసరిస్తున్నాం

# కిడ్నీతో సమస్య ఉందా? ఈ ఆహారాలను అన్ని వేళలా

మూత్రపిండాల్లో రాళ్ల కేసులు నేడు చాలా సాధారణం మరియు అనేక ఆరోగ్య సంరక్షణ సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటైన మూత్రపిండాలు మన శరీర రక్తాన్ని ఫిల్టర్ చేసి మలినాలను తొలగించే చెట్లుగా పనిచేస్తాయి. మూత్రపిండాల యొక్క ప్రధాన విధి ఏమిటంటే, అదనపు సెలైన్ మరియు నీటిని మూత్ర నాళంలో విసర్జించడం ద్వారా సేకరించడం. ఈనీనీటబ ఎనీ ంలనీతిట ఈనీతీ ఐతిటనివఎ నాబినీనివబ ఈ రోజు కిడ్నీ రాళ్లతో బాధపడుతున్న రోగుల సంఖ్య పెరుగుతోంది. ఈ రాళ్ళు మూత్రపిండాల లోపలికి ఎలా వెళ్ళాయి? వాస్తవానికి ఏ రాయి లోపలికి వెళ్ళదు, బదులుగా కిడ్నీ లోపల ఏర్పడుతుంది. ఉప్పు కణాలు అంటుకునే లక్షణాలను కలిగి ఉంటాయి. మూత్రం మోతాదు, మూత్రంలో ప్రోటిన్, క్యాల్షియం పెరిగేకొద్దీ, ఈ ఉప్పు కణాలు ఒకదానికొకటి కట్టుబడి ఉండే అవకాశాన్ని పెంచుతాయి .... కెఫిన్ / సోడా కారణాలు కెఫిన్ / సోడా కారణాలు మీకు ఇప్పటికే మూత్రపిండాల్లో రాళ్ళు ఉంటే, మీకు పుష్కలంగా ద్రవం అవసరం. కానీ ఈ ద్రవాలలో కెఫిన్ తక్కువగా ఉండాలి. మీరు కాఫీ టీకి బానిసలై, సంయమనం పాటించే స్థితిలో ఉంటే, మీరు రోజుకు ఒకటి నుండి రెండు కప్పులు (250-500 మి.లీ) కాఫీ లేదా టీని మాత్రమే తాగవచ్చు. సోడా అవసరం లేదు. మీరు తేలికపాటి పానీయాన్ని ఊహించలేరు. మీ శరీరంలో ఎక్కువ కెఫిన్ పేరుకుపోతుంది మరియు మీ మూత్రపిండాలలో రాళ్ళు పెద్దవిగా మరియు నిర్జలీకరణానికి కారణమవుతాయి. సోడియం అధికంగా ఉండే ఆహారాలు సోడియం అధికంగా ఉండే ఆహారాలు రెడీమేడ్ ఫుడ్స్ ఎక్కువసేపు ఉండేలా ఉప్పు మరియు ఇతర సంరక్షణకారులను కలుపుతారు. అందువల్ల, మీరు ఊరగాయ, తయారుగా ఉన్న ప్యాకేజ్డ్ ఆహారాలు, ఉప్పు చల్లిన స్నాక్స్, వేడి తినదగిన ప్యాకెట్‌లో తినడానికి సిద్ధంగా ఉన్న ఆహారాలు, పానీ పూరి వంటి రోడ్‌సైడ్ ఆహారాలు మానుకోవాలి. వీలైనంత వరకు ఉప్పు తక్కువగా ఉన్న ఆహారాన్ని తినండి. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాలు అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాలు మాంసం మరియు చేప ఆహారాలలో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. అందువల్ల, వీటిని మితంగా మాత్రమే తినాలి. ఎందుకంటే శరీరంలోని ఇతర పనులకు మనకు ప్రోటీన్ అవసరం. అందువల్ల, ఎర్ర మాంసానికి బదులుగా, తెల్ల మాంసం, చికెన్ మరియు చేపలను చిన్న నూనెల రూపంలో తినాలి లేదా నీటిలో ఉడికించాలి. సుగంధ ద్రవ్యాలకు దూరంగా ఉండటం మంచిది. అధిక కొవ్వు పదార్థాలు అధిక కొవ్వు పదార్థాలు వెన్న, జున్ను, క్రీమ్, వనస్పతి మరియు తక్కువ కొవ్వు లేదా తక్కువ కొవ్వు కలిగిన పాల ఉత్పత్తులు వంటి అధిక కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండండి. తాజా పాలకు బదులుగా, స్కిమ్డ్ పాలను అల్పాహారం సమయంలో తీసుకోవచ్చు. కానీ రోజులో ఏ సమయంలోనైనా కొవ్వు పదార్థాలు తినకూడదు. కొవ్వు మరియు రాళ్ల పరిమాణంలో పెరుగుదల. కాల్షియం అధికంగా ఉండే ఆహారాలు రూ.537/నెల× 1అతీ టర్మ్ ప్లాన్ కొని కుటుంబ ఆర్థిక భవిష్యత్తు భద్రపరచండి. . ఆహారం/ వ్యాయామం లేకుండా కొవ్వు తగ్గే మార్గం డాక్టర్ కనుగొన్నారు సహజసిద్ధమైన హెయిర్ గ్రోత్! ఈ ఆయుర్వేద నూనెను వాడి చూడండి ఉజీతితీ నాతిశ్రీ






కాల్షియం అధికంగా ఉండే ఆహారాలు ఉప్పు అధికంగా ఉండే ఆహారాలలో కాల్షియం మరియు విటమిన్ డి అధికంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారు ఈ ఆహారాలను నిరంతరం నివారించాలి. ఈ వ్యక్తులు కడుపులో గ్యాస్ ఉంటే ఇంట్రావీనస్ కూడా తీసుకోవాలి. ఎందుకంటే ఇందులో కాల్షియం చాలా ఎక్కువ. కాల్షియం అధికంగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం మూత్రపిండాల రాళ్ల పరిమాణాన్ని పెంచడానికి బహిరంగ ఆహ్వానం. ఉప్పు లేని ఆహారం తినడం కష్టం, కానీ మీరు చాలా తక్కువ ఉప్పు తినాలి. దీనిని ఫిష్ ఆయిల్ లేదా విటమిన్ డి మాత్రలతో తీసుకోవచ్చు, అయితే దీనికి డాక్టర్ అనుమతి అవసరం. ఆక్సలేట్ అధికంగా ఉండే ఆహారాలు ఆక్సలేట్ అధికంగా ఉండే ఆహారాలు మూత్రపిండాల్లో రాళ్ళు ఉన్న రోగులకు ఈ ఆహారాలు ముఖ్యంగా ఉపయోగపడతాయి, ముఖ్యంగా మీ రాళ్ళు ఆక్సలేట్ రాళ్ళు అయితే. టీ, కాఫీ బీట్‌రూట్, స్క్వాష్, బంగాళాదుంపలు, పాలక్, టొమాటో సూప్, డబ్బాల్లో ప్యాక్ చేసిన ఫ్రూట్, రబర్బ్ రూట్, స్ట్రాబెర్రీ వంటి ఆహారాలకు దూరంగా ఉండాలి. చాక్లెట్లు, టోఫు, ఎండుద్రాక్ష, వోట్మీల్ ఆధారిత ఆహారాలకు దూరంగా ఉండాలి. మీ ఆరోగ్య పరీక్షను అనుసరించి, మీ డాక్టర్ మీకు సరైన ఆహారాన్ని సూచిస్తారు. మీ రాళ్ళు యూరిక్ యాసిడ్ వల్ల వచ్చినా మీరు ఈ ఆహారాలు తీసుకోకూడదు. ఆల్కహాల్ ఆల్కహాల్ మూత్రపిండాల్లో రాళ్ళు నేరుగా ఆల్కహాల్ నుండి ఏర్పడకపోయినా, అవి ఇతర కారణాల వల్ల పరోక్షంగా ప్రేరేపించబడతాయి. ప్యూరిన్ అనే ఆల్కహాల్ పోషకం నేరుగా యూరిక్ యాసిడ్ రాళ్లకు దారితీస్తుంది. ఆల్కహాల్ కిడ్నీ పనితీరును కూడా తగ్గిస్తుంది.

కాబట్టి మద్యపానానికి దూరంగా ఉండటం మంచిది. ఆంకోవీస్, ఎండిన చేప ఆంకోవీస్, ఎండిన చేప చాలా చేపలు సాధారణంగా తరువాత ఉప్పు మరియు ఎండబెట్టబడతాయి. కానీ మూత్రపిండాల్లో రాళ్ళు ఉన్న రోగులకు ఈ ఆహారం ఒక విషం. ఇవి చిన్న పరిమాణంలో వినియోగించినా నేరుగా రాళ్ల పరిమాణాన్ని పెంచుతాయి. కాబట్టి డ్రైయర్ పేరును హైలైట్ చేయడం మంచిది. ఆస్పరాగస్ ఆస్పరాగస్ ఇది అద్భుతమైన మూత్రవిసర్జన. కానీ మూత్రపిండాల్లో రాళ్ళు ఉన్న రోగులకు ఇది జమ కాదు. బేకింగ్ సోడా / బ్రెడ్ మేకింగ్ ఈస్ట్ బేకింగ్ సోడా / బ్రెడ్ మేకింగ్ ఈస్ట్ యూరిక్ యాసిడ్ మరకలతో మీకు సమస్య ఉంటే, బేకింగ్ సోడా లేదా బ్రెడ్ బేకింగ్ వంటి బ్రూవర్ ఈస్ట్ జోడించిన ఆహారాన్ని మీరు యాక్సెస్ చేయలేరు. ప్యూరిన్ అనే పోషకం రాళ్ల పరిమాణాన్ని పెంచడానికి నేరుగా కారణమవుతుంది. ఈ ఆహారాలతో పాటు, చిక్కుళ్ళు, పుట్టగొడుగులు, ఆలివ్ ఆయిల్ మరియు పప్పుధాన్యాలు, కాలీఫ్లవర్, కిడ్నీ మరియు కాలేయం వంటి టార్లే చేపల వినియోగాన్ని తగ్గించడం లేదా తొలగించడం చేయాలి. గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన విషయాలు గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన విషయాలు × మీరు మాంసాహారంగా ఉంటే, ప్రతి సేవకు 85 గ్రాముల మాంసాన్ని మించకూడదు. × ఐస్ క్రీం, వేయించిన స్నాక్స్, సలాడ్ డ్రెస్సింగ్ మొదలైనవాటికి దూరంగా ఉండాలి. × మీ శరీర బరువును కంట్రోల్లో ఉంచడానికి క్రమం తప్పకుండా తగినంత నీరు త్రాగాలి × తగినంత కార్బోహైడ్రేట్లు తినండి × రాళ్లను కరిగించడానికి చిన్న మొత్తంలో ఆరెంజ్ ఫ్రూట్ మరియు నిమ్మరసం తినండి.

# మీకే కాదు, మీ పక్కవారికి కూడా ఇబ్బంది కలిగించే చెమట వాసనకు వీడ్కోలు చెప్పాలనుకుంటున్నారా?





శరీర వాసన చాలా మంది తమ దైనందిన జీవితంలో ఎదుర్కొనే సమస్య. అందుకు వివిధ కారణాలు ఉంటాయి, ముఖ్యంగా కొన్ని ఉత్పత్తులు, ఆహారాలు, శారీరక శ్రమ ప్రధానకారణం కావచ్చు. కానీ బహిరంగ ప్రదేశాలకు వెళ్ళేటప్పుడు, మీరు ఎల్లప్పుడూ ఎక్కువగా చెమట పడుతుంటే, మీరు చాలా ఇబ్బందిని ఎదుర్కోవలసి ఉంటుంది. ఒక వ్యక్తి ఎక్కువగా చెమట పట్టడానికి చెమట గ్రంథులు ఎక్కువగా పనిచేస్తాయి. చర్మంలోని బ్యాక్టీరియాతో పాటు చెమటలు పట్టడం వల్ల తీవ్రమైన వాసన వస్తుంది. ప్రతిదీ చాలా చెమటలు పట్టే కారణాలు ఎవరికైనా తెలుసా? అధిక కెఫిన్ పానీయాలు, కొన్ని మందులు, కారంగా ఉండే ఆహారాలు, గట్టి దుస్తులు, నిర్జలీకరణం, ఒత్తిడి మరియు ఉద్రిక్తత, మద్యపానం, సరైన ఆహారం, హార్మోన్ల మార్పులు మరియు యుక్తవయస్సు ప్రధాన కారణాలు. నాజీఎ ఃఎవ-ఎఎవ ఎనీ ఃనీటఎ నాటనీబీతీ చితిబిష్ట్ర ఎష్ట్రవబవ ఖీవఎవటతివబ తిని ఎవశ్రీబీణబీ కొంతమంది శరీర దుర్వాసన నుండి బయటపడటానికి డియోడరెంట్లను ఉపయోగిస్తారు. అయితే ఆ దుర్గంధనాశని తాత్కాలికమేనని మర్చిపోవద్దు. శరీర వాసన నుండి శాశ్వత పరిష్కారం కావాలంటే, మీరు శుభ్రంగా ఉండాలి మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలి. శరీర దుర్వాసన నుండి బయటపడటానికి కొన్ని సహజ మార్గాలు ఉన్నాయి. క్రింద ఆ సాధారణ సహజ పరిష్కారాలు ఉన్నాయి. ఇది చదివి దానిని అనుసరించండి మరియు శరీర వాసనకు వీడ్కోలు చెప్పండి. వంట సోడా వంట సోడా బేకింగ్ సోడా చర్మం నుండి తేమను పీల్చుకోవడానికి మరియు శరీర వాసనను తగ్గించడానికి సహాయపడుతుంది. ఇది బ్యాక్టీరియాను కూడా చంపుతుంది మరియు సహజ దుర్గంధనాశని వలె పనిచేస్తుంది. 1 టేబుల్ స్పూన్ బేకింగ్ సోడాను 1 టేబుల్ స్పూన్ నిమ్మరసంతో కలపండి, చంకలలో రుద్దండి, కొన్ని నిమిషాలు నానబెట్టి చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. మంచి ఫలితం పొందడానికి రోజూ కొన్ని వారాలు దీన్ని క్రమం తప్పకుండా అనుసరించండి. ఆల్కహాల్ ఆల్కహాల్ శరీర దుర్వాసనకు ఆల్కహాల్ మరొక ఔషధంగా చెప్పవచ్చు. ఇది సులభంగా ఆవిరైపోతుంది మరియు వాసనను తగ్గిస్తుంది. ఇది రంధ్రాలను కూడా మూసివేస్తుంది మరియు చెమట ఉత్పత్తిని తగ్గిస్తుంది. ఒక పత్తి బంతిని తీసుకొని, దానిని ఆల్కహాల్‌లో నానబెట్టి, చంకలలో రుద్దండి, కొన్ని నిమిషాలు నానబెట్టి, తరువాత కడగాలి. కాకపోతే, ఒక కప్పు నీటిలో కొద్దిగా ఆల్కహాల్ కలపండి మరియు చంకలను కడగాలి. ఆపిల్ సైడర్ వెనిగర్ ఆపిల్ సైడర్ వెనిగర్ ఆపిల్ సైడర్ వెనిగర్ లోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తాయి. ఇది ఆరోగ్యకరమైన చర్మం జూఊని నిర్వహించడానికి మరియు శరీర వాసనను తొలగించడానికి సహాయపడుతుంది. ఆపిల్ సైడర్ వెనిగర్ ను కాటన్ బాల్ లో నానబెట్టి, చంకలలో రుద్ది, 2-3 నిమిషాలు నానబెట్టి, తరువాత నీటితో శుభ్రం చేసుకోండి. రోజూ ఉదయం మరియు రాత్రి పడుకునే ముందు 2 సార్లు ఇలా చేయడం వల్ల చెమట వాసన తొలగిపోతుంది. రోజ్ వాటర్ రోజ్ వాటర్ రోమ్ వాటర్ చంక వాసన నుండి బయటపడటానికి సహాయపడుతుంది. చంకలపై కొద్దిగా రోజ్ వాటర్ రాయండి. కాకపోతే, స్నానపు నీటిలో కొద్దిగా రోజ్ వాటర్ కలపండి మరియు స్నానం చేయండి. అందువలన శరీరం రోజంతా మంచి వాసనతో ఉంటుంది. టమాట గుజ్జు 5ల ఖం ఎక్కువ జీతం? వీూ వయస్సు నమోదు చేసి 1 అతీ టర్మ్ లైఫ్ కవర్ అర్హత చెక్. ఎవతీఎ ఒతిటవ ఎనిబబీతీజీనిఇవ ప్రపంచంలోని అతిపెద్ద లాటరీలు భారతదేశానికి వస్తాయి లైఫ్ కవర్ కొనండటమాట గుజ్జు టమోటాలలోని ఆమ్లత్వం వాసన కలిగించే బ్యాక్టీరియాను చంపి రంధ్రాలను తగ్గిస్తుంది. అందువల్ల ఇది శరీరం నుండి చెమట వీచే వాసనను తగ్గించడానికి సహాయపడుతుంది. టొమాటో పేస్ట్‌ను నేరుగా చంకలపై వేసి 15 నిమిషాలు నానబెట్టి, చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. మీరు కొన్ని వారాలు ప్రతిరోజూ దీనిని అనుసరిస్తే, మీరు మంచి ఫలితాన్ని పొందవచ్చు. నిమ్మకాయ నిమ్మకాయ శరీర దుర్వాసన నుండి బయటపడటానికి పురాతన కాలం నుండి నిమ్మకాయను ఉపయోగిస్తున్నారు. రోజూ స్నానం చేసే ముందు, నిమ్మకాయ ముక్కను చంకలో రుద్దండి. బాగా ఎండిన తరువాత, స్నానం చేయండి. రోజూ ఇలా చేయడం వల్ల శరీర దుర్వాసన రాకుండా ఉంటుంది. పాలకూర పాలకూర పాలకూర శరీర వాసనను నివారించడానికి సహాయపడే ఆకుకూర. కొద్దిగా పాలకూర రసాన్ని నేరుగా చంకలపై వేయండి. ఉత్తమ ఫలితాల కోసం, స్నానం చేసిన తరువాత, ఈ బచ్చలికూర సారాన్ని చంకలపై పూయండి మరియు పొడిగా ఉంచండి. కావాలనుకుంటే, పాలకూర రసాన్ని ఫ్రిజ్‌లో భద్రపరుచుకుని రోజూ వాడవచ్చు. గంధపు పొడి గంధపు సౌందర్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది మరియు మంచి వాసన కలిగి ఉంటుంది. నుండి వాసనను తొలగించడానికి సహాయపడుతుంది. గంధపు పొడి తీసుకొని నీటితో అతికించండి, చంకలపై పూయండి మరియు బాగా ఆరనివ్వండి.

# అన్ని రకాల జుట్టు సమస్యలను పరిష్కరించే అద్భుతమైన నూనెలు!



మందపాటి, మెరిసే మరియు మృదువైన జుట్టు కలిగి ఉండాలనే కోరిక మనందరికీ ఉంది. ప్రతి ఒక్కరూ వారి జుట్టును ఇష్టపడతారు. ఎందుకంటే జుట్టు ఒకరి ముఖం మరియు రూపాన్ని బాగా వ్యక్తపరుస్తుంది. కానీ ఈ రోజుల్లో చాలా మంది జుట్టు రాలడంతో బాధపడుతున్నారు. బిజీ జీవనశైలి, కలుషిత వాతావరణం, ఆహారం మరియు జుట్టు సంరక్షణ ఉత్పత్తులు దీనికి ప్రధాన కారణం. ఎష్ట్రవబవ మరియు ఈ రోజు ఎవరూ వారి తలపై నూనె పెట్టరు. తత్ఫలితంగా, జుట్టు ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు జుట్టుకు లభించవు. మీ జుట్టు ఆరోగ్యంగా ఉండాలని మరియు బయటకు పడకుండా ఉండాలని మీరు కోరుకుంటే, మీ తలపై తరచుగా నూనె వాడటం చాలా ముఖ్యం. ఇంకా, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే కొన్ని నూనెలను ఉపయోగించడం ద్వారా జుట్టు బలంగా మారుతుంది. ఈ వ్యాసం జుట్టుకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించగల అద్భుతమైన నూనెలను జాబితా మీ ముందు ఉంచుతోంది. మీ జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి వాటిని చదవండి మరియు వాడండి... ఆలివ్ నూనె ఆలివ్ నూనె ఆలివ్ నూనెలో అన్ని రకాల ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. పొడి జుట్టు ఉన్నవారికి ఇది అనుకూలంగా ఉంటుంది. దానికోసం నెత్తిమీద ఆలివ్ ఆయిల్ వేసి జుట్టుకు మసాజ్ చేయండి. అప్పుడు తల చుట్టూ వెచ్చని నీటిలో నానబెట్టిన గుడ్డను 20 నిమిషాలు నానబెట్టి, తరువాత షాంపూతో శుభ్రం చేసుకోండి. వారానికి ఒకసారి ఇలా పొడిబారడం మరియు జుట్టును సిల్క్ లాగా మృదువుగా ఉంచండి. అవోకాడో ఆయిల్ అవోకాడో ఆయిల్ అవోకాడో నూనె జుట్టును బలపరుస్తుంది మరియు చిక్కగా చేస్తుంది. అవోకాడో నూనె దెబ్బతిన్న జుట్టును సరిచేయడానికి అవసరమైన అన్ని పోషకాలను కలిగి ఉంటుంది. అవోకాడో నూనెను చర్మం మరియు జుట్టు మీద పూయండి, బాగా మసాజ్ చేసి 20 నిమిషాలు నానబెట్టండి. అప్పుడు మైల్డ్ షాంపూ ఉపయోగించి జుట్టును కడగాలి. దానిమ్మ విత్తన నూనె దానిమ్మ విత్తన నూనె మీకు ఎలుక వంటి జుట్టు ఉందా? నానబెట్టి, ఆపై జుట్టును గోరు వెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఆవ నూనె ఆవ నూనె జుట్టును మృదువుగా ఉంచడానికి ఆవ నూనెను పురాతన కాలం నుండి ఉపయోగిస్తున్నారు. జుట్టుకు తగిన ఆవ నూనె తీసుకొని వెచ్చగా వేడి చేయండి. తరువాత నెత్తిమీద మరియు జుట్టు మీద పూయండి, 30 నిమిషాలు నానబెట్ట జండి, తరువాత తేలికపాటి షాంపూ మరియు వెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. నువ్వుల నూనె నువ్వుల నూనెపొందిన నూనె మరియు పురాతన మెరుగుపర్చడానికి కూడా ఉపయోగించబడింది.




# మిల్కీ బ్యూటీ మెరుపులు తగ్గలేదు



మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతోంది. ఈమె మొదటి తెలుగు సినిమా శ్రీ విడుదల అయ్యి 20 ఏళ్లు కావస్తుంది. ఈమె వయసు సైతం అదే స్థాయిలో పెరుగుతూ వచ్చింది. అయినా కూడా అందం మాత్రం తగ్గడం లేదు. వయసుతో పాటు అందం తగ్గుతుంది అంటారు. కానీ మిల్కీ బ్యూటీకి అలా జరగలేదు. వయసు పెరిగినా కొద్ది మిల్కీ బ్యూటీ అందం పెరుగుతుందా ఏంటి అన్నట్లుగా ఈమె బ్యూటీ ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమన్నా అందాల ఆరబోత ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. మరోసారి ఈ అమ్మడి అందాల ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇండస్ట్రీలో ఈమె జోరు తగ్గినప్పటికీ ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రం తగ్గడం లేదు. సౌత్ హీరోయిన్స్‌లో అతి కొద్ది మందికే సాధ్యం అయిన ఇన్‌స్టా ఫాలోవర్స్‌ను ఈమె సొంతం చేసుకుంది. దాదాపుగా 30 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈమె ఒక పార్టీకి హాజరు అయింది. ఆ పార్టీకి సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోల్లో ఈ అమ్మడి అందం ఏమాత్రం తగ్గలేదని, తమన్నా మెరుపులు ముందు ముందు మరింతగా ఉండబోతున్నాయి అన్నట్లుగా చెప్పకనే చెబుతున్నట్లు ఉన్నాయి అంటూ నెట్టింట కామెంట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడి ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్లీవేజ్ షో తో ఈ అమ్మడు చేసిన సర్‌ప్రైజ్‌కి అంతా కూడా వావ్ అంటున్నారు. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు గతంలో చాలా చూశాం. అయితే తమన్నా ఇండస్ట్రీలో జోరు తగ్గడంతో అందం తగ్గిందని కొందరు చేస్తున్న విమర్శలకు ఈ ఫోటోలు సమాధానం అన్నట్లుగా ఉన్నాయని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. క్లీ వేజ్ షో ఫోటోలతో తమన్నా చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయిలో అందాల ఆరబోత కేవలం తమన్నాకే సాధ్యం. ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు అవుతున్నా ఇంతగా అందంగా కనిపించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. తమన్నా ముందు ముందు మరిన్ని పెద్ద సినిమాల్లో నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు. గత ఏడాదిలో తమన్నా నటించిన ఐదు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో కొన్ని ఐటెం సాంగ్స్ చేసిన సినిమాలు కాగా, మరికొన్ని ముఖ్య పాత్రల్లో నటించిన సినిమాలు కావడం విశేషం. ఇక ఈ ఏడాదిలో ఇప్పటికే తమన్నా ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో శివసత్తు పాత్రలో నటించి అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. రైడ్ 2 సినిమాలోనూ తమన్నా కన్నుల విందు చేసింది. ప్రస్తుతం ఈమె చేతిలో మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి. ముఖ్యంగా ఈమె హిందీలో ఎక్కువ సినిమాలు చేస్తుంది. తెలుగులో ఈమె ప్రస్తుతం చేస్తున్న సినిమాలు ఏమీ లేవు. వచ్చే ఏడాదిలో అయినా ఈమె తెలుగు సినిమాలు ఉంటాయేమో చూడాలి.




# సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ చేతులమీదుగా థాంక్యూ డియర్ చిత్ర టీజర్ లాంచ్






మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ పై పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా తోట శ్రీకాంత్ కుమార్ రచన దర్శకత్వంలో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం థాంక్యూ డియర్. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ముఖ్యపాత్రలో కనిపిస్తూ వీర శంకర్ , నాగ మహేష్ , రవి ప్రకాష్ , ఛత్రపతి శేఖర్ , బలగం సుజాత , సంక్రాంతి ఫేమ్ శ్రీనివాస్ నాయుడు తదితరులు కీలకపాత్రలు ఈ చిత్రంలో పోషించనున్నారు. సుభాష్ ఆనంద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా పి ఎల్ కే రెడ్డి డిఓపిగా పనిచేశారు. కాగా సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ ఈ చిత్ర టీజర్ ను లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివి వినాయక్ మాట్లాడుతూ... "రియల్ స్టార్ శ్రీహరి గారి కుటుంబం నుండి వచ్చిన ధనుష్ రఘుముద్రి హీరోగా, హెబ్బా పటేల్, రేఖా నిరోషా హీరోయిన్లుగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న థాంక్యూ డియర్ చిత్రం గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. బాలాజీ గారు నిర్మాతగా, శ్రీకాంత్ తోట దర్శకత్వంలో ఈ చిత్రం రానుంది. శ్రీహరి గారి ఆశీర్వాదాలతో ధనుష్ భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను" అన్నారు. హీరో ధనుష్ రఘుమూర్తి మాట్లాడుతూ... "మా థాంక్యూ డియర్ చిత్ర టీచర్ ను విడుదల చేసిన డైనమిక్ డైరెక్టర్ వివి వినాయక గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఆయన టీజర్ ను లాంచ్ చేయడం నాకు చాలా సంతోషకరంగా ఉంది" అన్నారు. హీరోయిన్ రేఖ నిరోషా మాట్లాడుతూ... "మా థాంక్యూ డియర్ సినిమా టీజర్ ను డైరెక్టర్ వి వి వినాయక గారు లాంచ్ చేయడం అనేది ఎంతో సంతోషకరంగా ఉంది. అందరూ మా సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను" అంటూ ముగించారు. నటి నటులు – హెబా పటేల్ , ధనుష్ రఘుముద్రి , రేఖ నిరోషా, వీర శంకర్ , నాగ మహేష్ , రవి ప్రకాష్ , ఛత్రపతి శేఖర్ , బలగం సుజాత , సంక్రాంతి ఫేమ్ శ్రీనివాస్ నాయుడు తదితరులు. బ్యానర్ : మహా లక్ష్మి ప్రొడక్షన్స్ ప్రొడ్యూసర్ : పప్పు బాలాజీ రెడ్డి రైటర్ ఉ డైరెక్టర్ – తోట శ్రీకాంత్ కుమార్ ఎడిటర్ : రాఘవేంద్ర పెబ్బేటి మ్యూజిక్ – సుభాష్ ఆనంద్ డి ఓ పి : పి ఎల్ కె రెడ్డి లైన్ ప్రొడ్యూసర్ – బలిజ పునీత్ రాయల్ కో ప్రొడ్యూసర్ – పి బి వి వి సత్య నారాయణ కస్టమ్ డిజినర్ – భావన పోలిపల్లి పి ఆర్ ఓ – మధు వి ఆర్ డిజిటల్ – డిజిటల్ దుకాణం




# అల్లరి నరేష్ ఆల్కహాల్..

టాలీవుడ్ హీరో అల్లరి నరేష్ టాలెంట్ గురించి అందరికీ తెలిసిందే. కామెడీ సినిమాలతో తెలుగు సినీ ఇండస్ట్రీలో వేరే లెవెల్ క్రేజ్ సంపాదించుకున్నారు. అయితే కొంతకాలం క్రితం తన స్టైల్ మార్చేశారు. రొటీన్ కథలను పక్కన బెట్టి సీరియస్ మూవీలు చేస్తున్నారు. హిట్లు ఫ్లాపులతో సంబంధం లేకుండా విభిన్న కథలతో రూపొందుతున్న సినిమాల్లో నటిస్తున్నారు.సాలిడ్ కంటెంట్ ఉన్న చిత్రాల్లో యాక్ట్ చేస్తున్న అల్లరి నరేష్.. ఇప్పుడు 63వ మూవీతో బిజీగా ఉన్నారు. ఫ్యామిలీ డ్రామా ఫేమ్ మెహర్ తేజ్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు.నేడుఅల్లరి నరేష్ పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ టైటిల్ ను రివీల్ చేశారు. ఫస్ట్ లుక్ కూడా రిలీజ్ చేశారు.ప్రస్తుతంనరేష్ ఫస్ట్‌లుక్‌సోషల్ మీడియాలో వైరల్‌గామారింది." విభిన్నమైన రీతిలో మునిగిపోతున్నారు...మనహీరో అల్లరి నరేష్.. ప్రత్యేక రోజునఇంతకుముందుఎప్పుడూ చూడని అవతారంలో ప్రదర్శిస్తున్నాం. మన ప్రియమైన అల్లరి నరేష్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆల్కహాల్ అతి త్వరలో మిమ్మల్ని పూర్తిగా ఆవహిస్తుంది" అంటూ మేకర్స్.. ఫస్ట్ లుక్ ను రివీల్ చేయగా.. నెట్టింట తెగ ట్రెండ్ అవుతోంది.అయితే మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్ లో నరేష్ ఆల్కహాలిజంలో పూర్తిగా మునిగిపోయినట్టుగా కనిపిస్తున్నారు. సినిమా భ్రమ, వాస్తవికత మధ్య నడిచే కథతో తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఫస్ట్ లుక్ అదిరిపోయిందని.. కిక్కిచ్చేలా ఉందని నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు.




Printed and Published and Owned by Dr. K. HARINATHA REDDY on behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.com.